




రచన: చందర్ (హిందూహైస్కూలు, ట్రిప్లికేను)

ఒకనాడు తెల్లవారుఝామున మా ఇంటికి బుడుబుడక్కల వాడు ఒచ్చాడు.

"డుబు డుబు డుబు డుబు
అంబా! జగదాంబా!
పల్కవే! నిజం పల్కవే
శుభం పల్కవే!—
ఈ బాబుగారికి శుభం కలగబోతోంది.
గొప్పచదువు చదవబోతారు
కొత్తపుస్తకాలు కొనబోతారు........
ఒక పాత చినిగిపోయిన చొక్కా
ఒక పాత గుడ్డ,
తమ దేహంమీద చినిగిపోయిన
ఒక పాతకోటు - ఇప్పించండి బాబయ్యా!
మీకు శుభం కలుగుతుంది
అంబ పలుకుతోంది.
డుబు డుబు డుబు డుబు...."

అంటూ చేతిలోని చిన్న డమారం వాయిస్తూ పాడాడు.



మాఅమ్మ వాడికి ఓ చినిగిపోయిన కోటు, ఇన్ని బియ్యం ఇచ్చి పంపేసింది.

* * *

"పాపం—ఆ బుడుబుడక్కలవాడు చాలా బీదవాడు కదూ?" అని అంది మా చెల్లెలు.

"వాడికేం? మహారాజు. వాడు కొన్ని కోట్ల కధికారి" అన్నాను నేను.

"అబ్బా! అంత గొప్పవాడా? కోట్ల కధికారయితే అడుక్కోడ మెందుకూ? హాయిగా తనకి ఇష్టం వచ్చినవి కొనుక్కోవచ్చే?" అని మాచెల్లి అంది.

"వాడికి ఎన్ని కోట్లున్నా బీదవాడే-" అని మళ్లీ నేనన్నాను.

"అదెలాగ?"—అంది మాచెల్లి.

"నువ్వు బాగా ఆలోచిస్తే నీకే తెలుస్తుంది. వాడు ఎన్నికోట్లు సంపాదిస్తేనేం గాక! వాడు బీదవాడే!"—అని అన్నాను.

"ఓహో! ఇప్పుడు తెలిసింది. కోట్లు అంటే తొడుగుకొనే కోట్లా?—నేను రూపాయిలనుకున్నాను! బలే గమ్మత్తుగావుంది నీ మాట," అంది మాచెల్లి.

మీరేవంటారు?

బుడుబుడక్కలవాడికి ఎన్నికోట్లున్నా బీదవాడేగా!



# బాలను చూచి

## మా బాల

"బాలా" "బాలా" యంటు

మాబాల వచ్చింది
"బాల"ను చూచింది
చిరునవ్వు నవ్వింది.

ఆట పాటలంత - చూసింది
ఆనంద జ్యోతిలో - తేలింది,
తోడివారితోచేరి - ఆడింది
చిట్టి తీగెలెన్నొ - పాడింది

గంతులువేసింది మాబాల
పువ్వులు కోసింది మాబాల
పూజలుచేసింది మాబాల
పాటలుపాడింది మాబాల

రచన: మున్నంగి రాజగోపాలాచార్యులు
(అనంతపురం)




# పిల్లలూ!

మంచి బాగా చేవ్రాత రాస్తే మంచి మార్కులు పరీక్షలో వస్తాయి. జాబ్కో ఫౌంట్ ఇంక్ తో రాస్తే ముత్యాల్లాంటి అక్షరాలు వస్తాయి. మీరు హిందూదేశములోని మంచి సిరానే వాడుచున్నారనుకుంటాను. స్వదేశీ సిరా వాడడమే మంచి అలవాటు.





## జాబ్కో ఫౌంట్ ఇంక్

ఇండియాలో మంచిది.

★

జయభారతం కంపెనీ

మదరాసు - బెంగుళూరు - ఎర్నాకులం.



మదానీవారి
మేలైన
బిస్కత్తులు
విక్టరీ క్రీమ్. ఆరారూట్.
బలే రుచి
J.H.P
MADANI BISCUIT FACTORY
P.BOX; 1008, KILPAUK, MADRAS.

# ★ లడ్డూ పాట ★

['బాల' పుట్టిన రోజున]

అ ఆ ఇ ఈ
అలమరలో నీ

ఉ ఊ ఋ ౠ
పళ్లెంలో నూ

ఎ ఏ ఐ
లడ్డూలు న్నై

ఒ ఓ ఔ
(తింటే) ఖాలీయౌ

అం అః
ఆనందం - అహో!

రచన: గోడా సుభద్ర, (బరంపురం)



# మంచి

రచన: చింతా

అమ్మా, చూడవే అన్నయ్యా
తమ్ముడు చెడ్డని అంటాడు!
నేనా చెడ్డ, అన్నయ్యా?
అన్నే చెడ్డ, నేనే మంచి!

* * *

అవునుగాని చిన్నబ్బాయీ,
నువ్వూ మంచే అన్నా మంచే
అన్నా నువ్వూ పలకా పుల్లా
తీసుకు బళ్లో కెళ్లండి.

* * *

వెళ్లను అమ్మా, నే బళ్లోకి
ఎందుకు బళ్లో కెళ్లడమమ్మా?
బళ్లోకెడితే పంతులునీకు
పాఠాలన్నీ చెప్పునుగా!

* * *


బళ్లోకెడితే పాఠాలన్నీ
పంతులుబాగా చెబతాడా?
పంతులుకేమీ రాదే అమ్మా,
అ ఆ లొకటే చెబుతాడే!

* * *

పోనీలేరా బళ్లోకెళ్లి
అ ఆ లేనా నేర్చుకురారా.
అ ఆ ల్లాంటి పిచ్చిగీతలూ
నాకూవచ్చును లేవే అమ్మా!

# చెడ్డ

దీక్షితులు



ఇంట్లోకూచుని మేకపిల్లకి
నేనేచెబతా అ ఆ లు;
అమ్మమ్మనడిగి కథలు చెప్పమని
ఎన్నోకథలు వింటాను;
నేను వెళ్లను బళ్లోకమ్మా
అన్న వెళ్లమను కావలిస్తే;
పాటలు రావు ఆటలు రావు
కథలూ రావు పంతులికి;
అ ఆ లేమిటి వెధవ అ ఆ లు
బళ్లోకెందుకు వెళ్లడమమ్మా?

★ ★ ★

ఇంట్లోకూచుని రావణా అల్లరి
చేస్తూంటే నే పడలేనమ్మా.
అల్లరిచెయ్యను లేవే అమ్మా,
ఆటలు ఆడుతూ కూచుంటా.

★ ★ ★

బళ్లో కెళ్లక పోతే నువ్వే
చెడ్డని అంటా రందరూ నిన్ను
అన్నని మంచని అంటారు
బళ్లోకెడితే నువు బంగారం.

★ ★ ★

బళ్లోకెళ్లను, వెళ్లకపోయినా
నేనే మంచి, అన్నే చెడ్డ
చెబతానుండు నాన్నగారితో
నన్ను చెడని అమ్మ అన్నదని!

# పాపల పండుగ

రచన : కర్రా ప్రభాకర్

చీకటుందనగానె-
చక్కనీ నిదురలో
పాపనీ లేపారు;
బిగపట్టి నలుగెట్టి
తల నీళ్ళుపోయగా
పాపెంతొ ఏడ్చింది !

పాపాయికేడాది
వయసు దాటిందంచు
పెద్దలంతాజేరి
పండుగంటూజేసి
పప్పు పరమాన్నాలు
"బ్రే"వనుచు మెక్కారు !

సంజె. వాకిటిలోన
అమ్మలక్కలు జేరి
వాయినా లందుకొని
పాటలూ పాడారు;
శనగలూ పళ్ళన్ని
చీరలో కట్టారు,

"పాపచూడం" దంచు
అమ్మ వెనుతిరిగింది;
పాపాయి ఎప్పుడో
మాయమై పోయింది
ఇంట్లోని పళ్ళన్ని
ఇట్టెగిరి పోయాయి !!!


పాపాయి లేదంచు
పాపాయి ఏదంచు
పాప రాదేమంచు
పాప కేమైందంచు
అమ్మలంతా లేచి
పెరటిలో చేరారు.

పూల కుండపైన
కృష్ణమ్మ బొమ్మలా
కిలకిలా నవ్వుతూ
పాపకూచుంది
పాపనూ చేరారు
పిల్లలెంతోమంది

దబదబల గబగబల
ఆటలూ ఆడారు
కిచకిచల కిలకిలల
నవ్వులూ నవ్వారు;
కేకలతొ కూకలతొ
గంతులూవేశారు

పాపచుట్టూ మూగి
పాటలూ పాడారు
పాపాయి తలపైన
పువ్వులూ చిమ్మారు.
పాప ఒడినిండుగా
పళ్ళనూ పోశారు.


దూరాని నిలుచున్న
పేరంటరాళ్ళంత
ముక్కుపై వేలేసి
తెల్లబోయన్నారు:
"ఔరౌర ! చిత్రమిది
పాపలా పండుగ !"



# జేజేలు—దూడూలాలు

కాంగ్రెసు మంత్రులకు జేజేలు
గవర్నరుకు దూడూలాలు
స్వరాజ్యానికి జేజేలు
పర రాజ్యానికి దూడూలాలు
తెలుగుభాషకు జేజేలు
ఇంగ్లీషుభాషకు దూడూలాలు

రచన : కె. సభా, (సేవాసమితి)




# తాయి

సంపాదన : పులిపాక

పిల్లలకి ఆటలంటే ఎంత ఇష్టమో, పాటలన్నా అంతే. అంచేత ఆటలతోనూ, పాటలతోనూ నేర్పిన విద్య ఆనందం ఇస్తుంది. పాడుతూ ఆడే ఆటలు ఎన్నో వున్నాయి. అందులో 'తాయిలారు' ఒకటి. 'తాయిలారు' అంటే తెలియని అబ్బాయో అమ్మాయో అని అర్థం.

## ఆట

కొందరు బాల బాలికలు ఒక 'బాల' నెత్తిమీద, కాగితపు ముక్కో, దారవు ముక్కో. ఆ 'బాల'కి తెలియకుండా పెట్టి, ఆ 'బాల'ను ఉడికించాలని ఈపాట ఆడుతూ, గంతులు వేస్తూ పాడుతారు.

నూటికి తొంభై కుటుంబాల్లో అమ్మమ్మలు ఉండడమే కారణం!'' అని నువ్వన్న ముక్కలు అమ్మమ్మతో అంటే: ''కట్టుకున్న మొగుణ్ణి సుఖపెట్టడం చేతకానివాళ్ళు దేశానికి తొంభై తొమ్మండుగురు ఆడవాళ్ళు అలాంటివాళ్లే ఐతే ఆ ఒక్ఖర్తీ విక్టోరియా రాణీ ఔతుంది!'' అంటుంది.

అన్నీ ఇలాంటి పెడవాదనలే కాని అమ్మమ్మని చూస్తే నాకు చాల సరదానుమా! ఏమంటావా? 'బాల'లాంటి కవుర్లూ, కధలూ చెబుతుంది నన్ను పడుకోబెట్టి. దాని నైజాన్ని మనం మరచి పోగలుగుతే, మన అమ్మమ్మ ఒకర్తే పది బాలల పెట్టు!

జవాబు రాస్తావా వెంఠనే?

నీ అమ్ములు.

---

**అన్నీ రణములే:** గతనెలలోని రణములుగల మాటలు:

1. కరణము; 2. మరణము; 3. ఆభరణము; 4. అరణము;
5. భరణము; 6. హరణము; 7. పారణము; 8. సాధారణము.

---


అందమయిన నిగనిగలాడు వెంట్రుకలు కావలెనంటే

# కేశమిత్ర

తలనూనె వాడుడు.

బట్టతల కానీయదు. చుండు నివారణ చేయును. కేశములను రాలిపోనివ్వదు.



use KESHA-MITRA HAIR-OIL (VEGETABLE)

A LITTLE'S ORIGINAL BALM PRODUCT





చి॥ పేకుమళ్ళ సాయిలక్ష్మి

చి॥ జమ్మి స్వర్ణలత, ప్రసాదు (మద్రాసు)





# Othello
## CARBON PAPER





ఏ ఇతర రకాన్నైనా ధిక్కరించగల
పెన్సిల్ కార్బన్ కాగితం!
అరటావు సైజ్,
ఒకప్రక్క మబ్బురంగు.
చిల్లర : టోకు
వ్యాపారానికి విచారించుడు.
వి. పెరుమాళ్లుచెట్టి అండ్ సన్సు
స్ట్రింగర్‌స్ట్రీట్, మద్రాసు 1.

ads.129.

**V. PERUMALL CHETTY & SONS.**
**5. STRINGERS STREET, G.T. MADRAS**

## ఈ గీతల్లో దాగివున్న దెవరు?



చుక్కలుపెట్టిన గదులను రంగుపెన్సిలుతో రంగువేయుము.

యం. వి. లక్ష్మి (కదిరి)





# టేబిల్ సాల్ట్

తళ తళ లాడే పళ్లు
నవ నవ లాడే ఒళ్లు
కావాలంటే
అందరికి అందుబాటులో వుండే
తెల్లని
కమ్మని
ఆరోగ్య, ఆహార, ఆయువుపట్టయిన
ఈ టేబిల్‌సాల్ట్‌నే వాడండి.

## నేషనల్ కెమికల్సు లి.

ఫ్యాక్టరీ: బందరు. రిజిష్టర్డు ఆఫీసు: మద్రాసు.

:మద్రాసుసిటీ ఉత్తర సర్కార్లు ఏజంట్లు:

## కార్ & కంపెనీ,

నెం. 2, తంబుచెట్టివీధి, మద్రాసు సిటీ.

# మద్రాస్ ఎనామెల్ వర్క్సు, లిమిటెడ్.

(స్థాపితము 1934)

65, సైడన్‌హామ్సు రోడ్, మదరాస్.

## ఆంధ్ర పరిశ్రమ



నవీన పద్ధతులపై గృహోపకరణములు, ఆస్పత్రి పరికరములు, విద్యుద్దీపాచ్ఛాదనములు, ఇంకను పలువిధములైన పింగాణీ వస్తువులు తయారుచేయు ఉన్నత ఆంధ్ర పరిశ్రమ. ఇంత పెద్ద పింగాణి పరిశ్రమ దక్షిణదేశములో మరెక్కడాలేదు. ఎడ్వర్ టైజర్లు, మునిసిపాలిటీలు, లోకల్ బోర్డులు, రైల్వేలు, సైన్యం, తదితరులకు కావలసినవన్నీ మా ఫ్యాక్టరీనుంచి సప్లైచేయబడును.


పురం ప్రకాశరావు,

మేనేజింగ్ డైరక్టరు.




# ఇది చెప్పుకో చూద్దాం ???

## I ఎన్ని గదులు ?



ఈ బొమ్మలో పెద్దగదులు చిన్నగదులు అన్ని మొత్తం ఎన్ని గదులున్నాయో చెప్పగలరా ?

## II ఎన్ని తప్పులు ?



మా చిట్టి చిత్రకారుడు చి॥ సత్తిరాజు లక్ష్మీనారాయణ ఈ బొమ్మ వేశాడు కాని ఇందులో కొన్ని తప్పులున్నాయట. ఏదీ మీరు పోల్చుకోండి చూద్దాం.

# నగల కథ




రాజా గోల్డు కవరింగ్ కంపెనీ, రిజిష్టర్డు 225, మచిలీపట్టణము.

# జూలై బాలలోని ప్రశ్నలకు జవాబులు

## I

### సగం మాట

కామక్రోధములు

గీతవలస

తోకచుక్క

సున్నపు డబ్బీ

వంకర రోజులు

## II

### చిత్రమైన ఆవు

త్రాడు ఆవు మెడకు కట్టి వున్నదిగాని, ఆ త్రాటియొక్క రెండవ చివర దేనికీ కట్టివుండ లేదు. అందుచేత ఆవు 10 గజముల దూరమున వున్న గడ్డిని తినగలిగెను.

## III


### సామెత

సంతోషం సగం బలం

ఈ మూడుప్రశ్నలకు సరియైన జవాబులు వ్రాసినవారి పేర్లు సెప్టెంబరు సంచికలో వేస్తాము.



EASTERNS 379.



# ఆలిండియా రేడియో

## పిల్లల తెలుగు ప్రోగ్రాముల వివరాలు

[211 మీటర్లు, 31.36 మీటర్లమీదా వినొచ్చు.]

[మధ్యాహ్నం 2-15 నుంచి 3 వరకు]

### ఆగస్టు

**4 వ తేదీ ఆదివారం**

రారె చిన్ని పిల్లలార-పిలుపు పాట; ఉత్తరాల సంచీ; మాస్టరుతో దాగుడు మూతలు - నాటిక; పుట్టింరోజు పండుగలు; పాట కథ; చిక్కు ప్రశ్న; తాతయ్య కాశీయాత్ర; పోదామా (పాట.)

**11 వ తేదీ ఆదివారం**

రారె చిన్ని పిల్లలార-పిలుపు పాట; ఉత్తరాల సంచి; మాస్టరబ్బాయి గారాం (నాటిక); పుట్టింరోజులు; తాతయ్య కాశీయాత్ర; పాటలూ - కథలూ; చిక్కు ప్రశ్న; పోదామా - ఇక - పోదామా.

**18 వ తేదీ ఆదివారం**

రారె చిన్ని పిల్లలార-పిలుపు పాట; ఉత్తగాల సంచీ; తుమ్మల రాకుమారి-నాటిక; పుట్టింరోజులు; భూగోళ శాస్త్రములోని వింతలు; చిక్కు ప్రశ్న; పోదామా.

**25 వ తేదీ ఆదివారం**


రారె చిన్ని పిల్లలార; ఉత్తరాల సంచీ; అటవీరాజ్యం-నాటకం; పుట్టింరోజులు; తాతయ్య రామేశ్వరం యాత్ర; చిక్కు ప్రశ్న పోదామా ఇక పోదామా.

## "బాల" ఏడాది చందా రు. 4-8-0 లు

వి. పి. పద్ధతి లేదు.

Edited and Published by N. Raghava Rao, 20, Sundareswar St., Mylapore, Madras. Printed by B. Nagi Reddy at B. N. K. Press, 37, Acharappan St,, G. T. Madras,

# బాల



| 1946 | | | | | | | | | | 1947 | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆగ | సెప్టెం | అక్టో | నవం | డిసెం | | | | | | జనవ | ఫిబ్ర | మార్చి | ఏప్రిల్ | మే | జూన్ | జులై |
| 31 | 30 | 31 | 30 | 31 | | | | | | 31 | 28 | 31 | 30 | 31 | 30 | 31 |
| గు | ఆ | మం | శు | ఆ | 1 | 8 | 15 | 22 | 29 | బు | శ | శ | మం | గు | ఆ | మం |
| శు | సో | బు | శ | సో | 2 | 9 | 16 | 23 | 30 | గు | ఆ | ఆ | బు | శు | సో | బు |
| శ | మం | గు | ఆ | మం | 3 | 10 | 17 | 24 | 31 | శు | సో | సో | గు | శ | మం | గు |
| ఆ | బు | శు | సో | బు | 4 | 11 | 18 | 25 | | శ | మం | మం | శు | ఆ | బు | శు |
| సో | గు | శ | మం | గు | 5 | 12 | 19 | 26 | | ఆ | బు | బు | శ | సో | గు | శ |
| మం | శు | ఆ | బు | శు | 6 | 13 | 20 | 27 | | సో | గు | గు | ఆ | మం | శు | ఆ |
| బు | శ | సో | గు | శ | 7 | 14 | 21 | 28 | | మం | శు | శు | సో | బు | శ | సో |




# లారు

వేంకటాచలపతి

## పాట


ఓతాయిలారి
నెత్తిమీద
గోరింక
చెప్పకు చెప్పకు
చిట్టిపాప
చెపితే నీముక్కు
కోయిస్తాన్
పందిరిమీంచి
పాకిస్తాన్
దూలంమీంచి
దూకిస్తాన్ ॥౧॥






PRINTED AT THE B. N. K. PRESS, 37, ACHARAPPAN ST. G. T. MADRAS

# అబ్బాయి ధైర్యము



నూకలు పెట్టెద ఏకులు వడకు
రూకల నిచ్చెద మేకలు కాయి
అటుకులు పెట్టెద ఆవుల మేపు
బెబ్బులి వచ్చిన బెదరవు కాదా!
చిరుతలు వచ్చిన వెఱవవు కాదా!
ఎలుగులు వచ్చిన ఏడ్వవు కాదా!
వడగండ్లు రాలిన వణకవు కాదా!
ఎంతటి ధైర్యము ఇటు చూడు—
మఱి 'ఉఫ్' అంటే ఉలిక్కిపడ్డావే!

సంపాదన : కర్రి వరసింహాము

బాలకాంగ్రెస్, అనకాపల్లి.

# వారాల కథ

ఆదివారమునాడు - అబ్బాయి పుట్టె

సోమవారమునాడు-చొక్కాలుతొడిగె

మంగళవారమునాడు మాటలూచెప్పె

బుధవారమునాడు పుస్తకము చదివె

లక్ష్మివారమునాడు లడ్డూలు తినియె

శుక్రవారమునాడు షోకులనుచేసె

శనివారమునాడు సభలోకివెళ్లె

ఇన్నివారాలలో ఇన్నిచేశాడు

ఎవ్వరీ అబ్బాయి ఎవ్వరీపాప ?

రచన : "అబ్బాయి"







చి॥ మాడపాటి సుకుమార్
(హైదరాబాదు)

బాబూ సత్యేంద్రప్రసాద్
మా రాజమండ్రి ఏజంటు
యం. వి. కృష్ణగారి గృహదీపకుడు 2 సం






బంగారుతల్లి - సుబ్బలక్ష్మి
(ఆగన కాపల్లి)

([illegible])



చి॥ దే॥ అనసూయ

(మదరాసు)



చి॥ మాజేటి విజయలక్ష్మి

(భద్రాచలం)



చి॥ దురిశేటి బాబు

(ఛోటాడాక్టర్)



చి॥ వుప్పల నీలాద్రిరావు

(అనకాపల్లి)

# నర్తన బాల

రచన : శ్రీ రామాచార్యులు

బొమ్మ అందంగా వుంటే చూడ బుద్ధేస్తుంది.

కంఠం కమ్మగా వుంటే విన బుద్ధేస్తుంది.



చి॥ జలజ

చందన బొమ్మలాగ వున్నావమ్మా అంటారు.

అంటే—

మరీ పొడుగూకాదు, మరీ పొట్టి కాదు, మరీ సన్నమూ కాదు, మరీ లావూ కాదు. ఆ నుదురు, ఆ ముక్కు, ఆ కళ్లు, ఆ పెదిమలు, ఆ పళ్లవరస, ఆ బుగ్గలు అన్నీ అలా.... అలా.... కుదురుతాయి కొందరికి. వాళ్ళే చూడ్డానికి అందంగా వుంటారు.

అలాంటివాళ్ళే నాట్యం నేర్చుకోవాలి.

అయితే—

నాట్యానికి ఒక్క అందం సరిపోదు.

అందంతోబాటు కమ్మని కంఠంకూడా వుండాలి.

కమ్మగా పాడుతూ, చక్కగా ఆడు నాట్యం అందరు చూచి 'భేష్, భేష్' అంటారు.

అంతేగాని——


తగుదునమ్మా యని ప్రతివాళ్ళూ నాట్యం నేర్చుకోగూడదు.

సరే. అందంగావుండి, హాయిగాపాడే గొంతికవున్న తర్వాత, నాట్యం నేర్చుకోవాలన్న సరదా వుండాలి.

ఎ వ రి కి ?

" బా ల "లకి.

? న ర్త న బా లు డు ?



? న ర్త న బా లు డు ?

బాలల తల్లిదండ్రులకుకూడా నాట్యం నేర్పించాలనే సరదా వుండాలి.

ఏ బాలకి అందం, కమ్మని కంఠం, సరదాలు అన్నీ కలసి వచ్చి, నాట్యాచార్యులవద్ద - నాట్యంచెప్పే గురువువద్ద - నాట్యం

నేర్చుకుంటుందో ఆ బాల 'నర్తన బాల' అవుతుంది.

సంగీతం, నాట్యం, చిత్రలేఖనం - బొమ్మలు వేయడం-కవిత్వం చెప్పడం, యిల్లాంటివి పుట్టుకతోనే కొందరికి వుంటాయి.

ఏ బాల, ఏ విద్యలో పనికివస్తుందో తెలుసుకుని, ఆ బాలకి ఆ తల్లిదండ్రులు ఆ విద్య నేర్పిస్తే వాళ్ళు గొప్పవాళ్లవుతారు.

నాట్యం నేర్పడంలో రకరకాల పద్ధతు లున్నాయి.

మలబారు దేశంలోచెప్పే పద్ధతిని 'కాధా కలి' అంటారు.

ఆంధ్రదేశంలోచెప్పే పద్ధతిని 'కూచిపూడి నాట్యం' అంటారు.

దక్షిణ దేశంలో చెప్పే పద్ధతిని 'తంజావూరు నాట్యం' అంటారు.

అస్సాము దేశంలోచెప్పే పద్ధతిని 'మణిపురి నాట్యం' అంటారు.


సంయుక్త రాష్ట్రంలో చెప్పేపద్ధతిని 'కధక్' అంటారు.

ప్రజలు వాళ్ల అలవాట్లనుబట్టి ఆచారములనుబట్టి ఆచరణ యేర్పరచుకుని 'కధాకలి', 'కూచిపూడి నాట్యం' 'తంజావూరు నాట్యం', 'మణిపురినాట్యం', 'కధక్' అని పేర్లు పెట్టారు.

అంతేగాని - నాట్యం అంతా ఒకటే.

"బాల" పుట్టినరోజున ఆనందంగా నాట్యంచేసే "నర్తన బాలల"కు జై.

జై "బాల"— జైహింద్ "బాల"— జై "బాల"



త్వరలో విడుదలకానున్నవి! బోసు వీరుల అపూర్వగాధ!!

# "ఢిల్లీ-చలో....!!"

(ఆజాద్ హింద్‌ఫౌజ్ యొక్కయు, నేతాజీ సుభాస్‌చంద్రబోసు యొక్కయు పూర్తిచరిత్రనుతెల్పు అసమాన గ్రంథము)

రచయిత: **జి. జె. రావు బి. గుప్త**

(పై గ్రంథము చక్కని ఆర్టు-బొమ్మలతో, తెల్లని గ్లేజు కాగితముపై బహు చక్కగా ముద్రింపబడినది.)

**ఏజెంట్లకు మంచి కమీషన్ యివ్వబడును!**

వివరములకు:—

## శ్రీ దుర్గా బుక్ డిపో,

ఒంగోలు, (గుంటూరుజిల్లా)

## రీటా తలవెండ్రుకలను పెంచును



రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడ
నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమై
హెయిర్ టానిక్. తల వెండ్రుకలు రాలుట
నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు
ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమ
వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును
వేనకువేలు వాడి గుణమును పొందియున్నార
మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు,

రీటా హిందూదేశమంతటా దొరకును, సీసా 15 అ




**RITA**
**HAIR TONIC**




# "పెంకి మనిషి"

రచన:
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్

ఒకప్పుడు ఒక పెంకిమనిషి వుండేవాడు. అతడికన్న పెంకి ఆ చుట్టుప్రక్కల యెవరూ లేరు.

ఒకసారి అతని బిడ్డ చనిపోయింది. దుఃఖసమయంలో అతని ఇంటియందు ఆడువా రేపనీ చేయరు. ఈ సంగతి గమనించక అతడు భార్యదగ్గరకు పోయి, "నా గుడ్డలు చిరిగాయి. వాటిని వెంటనే కుట్టిపెట్టు" అన్నాడు.

"అయ్యో! అదేమిటీ! దుఃఖంలో వున్నప్పుడు ఏపనీ చేయకూడదని ధర్మశాస్త్రం చెప్పడం లేదా?" అని అతడి భార్య అడిగింది.

"నేను చెప్పినట్లు వెంటనే చేయి. సూదీ దారమూ తీసుకురా. పో!" అని అతడు పెంకిగా పట్టుపట్టాడు.

"వద్దు వద్దు" అని భార్య అంటే రెండు దెబ్బలు వేసి అతను చెప్పిన పనిని ఆరంభింపజేశాడు. తాను ఊరిలోకి పోయాడు.

ఆ ప్రక్కనే ఒక సముద్రముంది. అందులోనుంచి ఒక మొసలివచ్చి "కాంభోట్ల భార్యా! కాంభోట్ల భార్యా! నీ బిడ్డ పోయింది గదా! నీవెందుకు పనిజేస్తున్నావు? అని అడిగింది.

"నేనేం చెయ్యను! మా ఆయనకు శాస్త్రమూ లేదు గీస్త్రమూ లేదు, పెంకిమనిషి. ఒకరిమాట వినడు!" అన్నది కాంభోట్ల భార్య.

"అయితే చూడు! మీ ఆయనకు నేను బుద్ధి చెబుతాను. రానీ!" అన్నది మొసలి.

అంటూండగానే కాంభోట్లు వచ్చాడు. వస్తూండగానే అతనితో కలబడింది మొసలి. అది ఎంత పట్టుదలతో పోట్లాడినా అంతకన్న ఎక్కువ పట్టుదలతో పోరాడాడు కాంభోట్లు. వారిద్దరి పోరాటనూ చూడడానికి ఎగురుతూ ఎగురుతూన్న పిట్టలు కూడా చెట్లపై వ్రాలి చూశాయి. చిట్టచివరకు మొసలి అలిసి పోయింది. అలుసు చూసుకుని దుడాలున ఉడాయించింది. పోయి తన యజమానియైన సముద్ర దేవునితో చెప్పింది. సముద్ర దేవుడు మారు వేషముతో వచ్చి కాంభోట్లతో కలబడ్డాడు. ఇద్దరికీ ఘోరయుద్ధము జరిగింది. సముద్రంలోని చేపలన్నీ చూడడానికి ఎగిరెగిరిపడ్డాయి. ఎంత పోరాడినా కాంభోట్లు పట్టువిడిచి పారిపోలేదు. సముద్రుడ్ని ఒకసారి అదిమదిమి నొక్కాడు. సముద్రుడికి ఊపిరాడలేదు. "ఒరె ఒరే అబ్బాయి! నన్ను వదిలి పెట్టు! లేకపోతే నీకు ఉప్పు పుట్టదు! జాగ్రత్త!" అన్నాడు సముద్రుడు.

కాంభోట్లకు ఉప్పులేకుండా ఏ కూరా రుచించదు. అందుకని "సరే పో!" అని సముద్రుణ్ణి విడిచిపెట్టాడు.

మొసలిమీద కూర్చుని సముద్రుడు వెళ్ళిపోతున్నాడు. కాంభోట్లకు ఒక ఆశపుట్టింది. సముద్రలోకాన్ని చూసివద్దామని కోరిక కలిగింది.

"ఓహోయి! సముద్రుడా! నన్నుకూడా తీసుకుపో! మీవూరు చూచివస్తాను" అన్నాడు కాంభోట్లు.

వాడికి బుద్ధి చెప్పుదామని సముద్రుడికి తోచింది. "సరే రా! కాని ఆ పర్వతం దాటి మటుకు రావాకు. దానిని చుట్టుకునిరా!" అన్నాడు సముద్రుడు.

పోతూంటే పర్వత మడ్డం వచ్చింది. కాంభోట్ల పెంకిగుణం పోలేదు. వాడు చెప్పినదానికల్లా ముందుకు

చేయాలి అని దాన్ని చుట్టకుండా మీాదుగా దాటాడు. పాపం వాడి గుండెకాయ ఆ పర్వతంమీాద వ్రాలింది. సముద్రుడి దగ్గిర గారడీ వుందనుకున్నాడు కాంభోట్లు. "నా గుండెకాయ నా కిచ్చివేయి. నీకేమైనా ఇస్తాను" అన్నాడు.

"అయితే ముందు తలెత్తి భూలోకం చూడు. ఆ తర్వాత ఇస్తాను," అన్నాడు సముద్రుడు.

కాంభోట్లు తలయెత్తి చూచాడు. భూమిమీాద సుడిగాలి లేచింది. 'అదేమిటి?' అని అడిగాడు.

"అది నీ భార్య చుట్టూ వున్నది. నీ పెంకితనంవల్ల కలిగిన కీడు!" అన్నాడు సముద్రుడు.

"బాబూ బాబూ నా గుండె నా కివ్వు. ఆ సుడిగాలి ఆపు. నన్ను నా భార్యదగ్గరకు పంపు. ఇంకెప్పుడూ పెంకిగా వుండను." అన్నాడు కాంభోట్లు.

"సరే పో" అని విడిచిపెట్టాడు సముద్రుడు.

అప్పటి నుంచీ కాంభోట్లు మంచివాడుగా జీవించాడు.


దిసౌత్ ఇండియా కోఆపరేటివ్
ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్
మదరాసు.

అధ్యక్షులు: శ్రీ వి. వియ్యన్నపంతులు
బి. ఎ. బి. యల్.

జీవిత భీమా అన్నిపద్ధతులలోను దొరకును
పిల్లల భీమాలు మా ప్రత్యేకత!

మీా బిడ్డల వివాహము, విద్య, మొదలగువాటికి సౌకర్యములు గలవు.
మీాకు కావలసిన వివరములకు వీరికి వ్రాయండి:

వి. వెంకటాచలం,
ఎం. ఏ; బి. ఎల్;
కార్యదర్శి.

బాలలకు బహు మంచి పుస్తకములు

# రాయల వాచకములు

(1, 2, 3, 4, 5, తరగతులకు)

ఈ క్రింది శతకములు తెల్లని గ్లేజుకాగితమున చక్కని అక్షరములలో ముచ్చటగా ముద్రింపబడినవి. బాలలకొఱకు ప్రత్యేకముగ ప్రచురింపబడినవి.

| | | | |
|---|---|---|---|
| రామరామ శతకము | 0-2-0 | రాయల గణితబోధిని | 0-1-0 |
| నారాయణ శతకము | 0-2-0 | ఆంగ్లో తెలుగు ప్రైమరు | 0-5-0 |
| వేమన శతకము | 0-2-0 | నీతిశాస్త్రము తాత్పర్యము | 0-4-0 |
| సుమతిశతకము | 0-2-0 | డిటో టీకాతాత్పర్యము | 0-4-0 |
| కృష్ణశతకము | 0-2-0 | ,, ,, | 0-4-0 |
| బాలరామాయణము | 0-2-0 | ,, ,, | 0-4-0 |
| దాశరథి శతకము | 0-2-0 | ,, ,, | 0-6-0 |
| భాస్కరశతకము | 0-2-0 | ,, ,, | 0-8-0 |
| నరసింహాశతకము | 0-4-0 | ,, ,, | 0-8-0 |
| గజేంద్రమోక్షము | 0-4-0 | ,, ,, | 0-8-0 |
| రుక్మిణీకల్యాణము | 0-4-0 | ,, ,, | 0-8-0 |
| అమరకోశము | 0 4 0 | ,, ,, | 0-8-0 |
| గృహసరస్వతి (ఇంగ్లీష్‌అక్షరములు) | 0- 4-0 | పుష్పగిరి మహాత్మ్యము | 0- 4-0 |
| నీతిచంద్రిక శుద్ధప్రతి | 0-10-0 | ఆంధ్రనామ సంగ్రహము టీకా | 0-10-0 |
| ప్రేమకుమారి (నాటకము) | 1- 0-0 | ప్రియదర్శిని (నవల) | 1- 0-0 |


మద్దులేటి నృసింహ శతకము, (కందపద్యములు పాకెట్‌సైజు.) 0-2-0

వలయువారు:

## రాయలు అండు కో., పబ్లిషర్స్, కడప.

ఈ క్రిందివారివద్దకూడా పైగ్రంథములు దొఱకును. కొనునపుడు కడప రాయలు అండు కో వారి ప్రచురణములని అడుగుడు.

మదరాసు:-విజయమారుతి పబ్లిషింగ్ హౌస్, 6, సుంకురామశెట్టి వీధి.
తిరుపతి:-గోల్డన్ బుక్ డిపో, బజారు వీధి.
బెంగళూరుదండు:-న్యూ ఆనందా బుక్ డిపో; 2-3 ధర్మరాజు వీధి
మడకశిర:-కుంచం గోవిందప్పశెట్టి
అనంతపురము:-B. C. ఆదినారాయణశెట్టి అండు సన్సు
నంద్యాల:-ప్రభాకర అండు కో; బుక్‌సెల్లర్స్
బళ్లారి:-K. L. బ్రదర్స్
నెల్లూరు:-V. V. నాయుడు అండు సన్సు
,, :-కృష్ణా అండు కో;
కావలి:-కామేశ్వర బుక్ డిపో;
తెనాలి:-సుందరరాం అండు సన్సు
గుంటూరు:-వెంకటేశ్వర్ అండు కో
అనకాపల్లి:-మాదేటి సాంబమూర్తి
మదనపల్లి:-వంకదార నాగలక్ష్మయ్యశెట్టి.



# చెట్లను గురించి

రచన : కేసరి బాలసుబ్రహ్మణ్యము (గుడియాత్తము)

అబ్బాయీ! నీకు దెబ్బతగిల్తే నొప్పి పుడ్తుంది కదూ? అలానే చెట్లకుకూడా దెబ్బతగిల్తే బాధగా వుంటుందని తెల్సా? నీ మాదిరే వాటికీ బాధ, సంతోషము, ఉత్సాహము, ఆకలీ దప్పులూ వుంటాయంటే ఆశ్చర్యంగావుంది కదూ? పూర్వం వృక్షాలను శాస్త్రవేత్తలు జడ పదార్థాలక్రింద, అంటే ప్రాణం లేనివానిక్రింద జమకట్టారు. కానీ యీనాడు మనవలెనే వానికీ ప్రాణముంది అని కనిపెట్టారు.

నీవు మండుటెండలో తిరిగి వస్తే అలసి వాడిపోతావు కదూ? అలానే మంచి యెండలో ఒక్క లేతమొక్కను చూడు ఎలా వాడి తల వేలవేసికొని వుంటుందో? ఒక్కనాడు బువ్వ లేకపోతే ఎట్లా వుంటావు? అలానే చెట్లుకూడా ఎరువు లేకపోతే వాడిపోతాయి. నీళ్ళు లేకపోతే యెండిపోతాయి. అవి నీళ్ళలోని ఉప్పుపదార్థాలను తీసుకుంటాయి. వేళ్ళతో నీళ్ళను తాగుతాయి. అందుకే వానికి 'పాదపములు' అంటారు.

మనవలెనే చెట్లుకూడా రాత్రిపూట నిద్రపోతాయట! అంటే ఆకులన్ని వేలాడి వుంటాయన్న మాట. నీవు యే విషజంతువునైనా చూస్తే భయపడినట్లే మనలను, యితర శాకాహార మృగాలను చూచి చెట్లూ చేమలూ భయపడ్తాయి! నీవైతే పారిపోగలవు! అవి? కొన్ని నిన్ను చూచి గడగడ వడకుతాయి! కొన్ని భయంతో ముడుచుకుంటాయి!

“సిగ్గుచింత” అనే తీగను

తెలుసా నీకు? అదిచూడు నీవు తాకగానే ఎట్లా భయపడి ఎట్లా ముడుచుకుంటుందో ఆకుల్ని!

మరి కొన్ని చెట్లున్నాయి. అవి గడుసరివి. వానికి మన మంటే భయంలేదు. మనమే వానిని చూస్తే భయపడ్తాము. నీకు "దురద గొండాకు" తెల్సా? దాన్ని తాకితే చాలు అమిత దురదపుడ్తుంది! భరించలేము!! మరి కొన్ని చెట్లకి మనం తాకకుండా, జంతువులు తినకుండా ముళ్ళుంటాయి!! ఇలానే మరి కొన్నిను......

మనలో కొందరు, ఆకుకూరలు, మరికొందరు మాంసం తినేవారు వున్నట్లే చెట్టుచేమల్లో వున్నాయట!! కొన్ని చెట్లు, సాలెపురుగు తన మెరను పట్టేటట్లే, తన ముండ్లతో పక్షుల్ని, చిన్నపురుగుల్ని పట్టి భక్షిస్తాయి! కొన్ని నీటిలోని చెట్లు చేపలు మింగుతాయి! మరి కొన్ని, తన పువ్వుల్లోని తేనెను త్రాగడాని కొచ్చిన వాటిని పువ్వుల్లోనే రేకులతో మూసుకొని జీర్ణించుకుంటాయి! చూశారా ఎంత అన్యాయమో!

కానీ యీ చెట్లే లేకపోతే మనకు తిన తిండి, కట్ట బట్ట, వ్రాయ చదువ కాగితాలూ, రబ్బర్లూ, అట్టలూ ఏవీ వుండవు! అసలు చెట్లే లేకపోతే మనము పీల్చడానికి ప్రాణవాయువే లేక చచ్చిపోతాము!!

అందుచేత మనం చెట్లకు మంచి యెరువువేసి, నీళ్ళుపోసి, బాగా పోషించాలి తెలుసా!

---

# ట

మద్రాసు ముత్యాలపేట
పేట ఎదుట జార్జికోట
కోటముందు పెద్ద తోట
తోటలోను పూలబాట
బాటలోను బొమ్మలాట
ఆటలోను బాల పాట
పాడుతూ తైతక్కలాట
ట! ట! ట!

రచన: వి. సరోజిని

(I Form మద్రాసు)

# చక్కిలిగింత

రచన: "ఆనంద"
తిరుపతి.

తాతయ్యా! తాతయ్యా! ఆ గుఱ్ఱం రాత్రినుంచి అలాగే నుంచుందేం తాతయ్యా? కాళ్ళు నొప్పులెట్టవా దానికి?

అది పడుకోదురా! అలాగే నుంచుంటుంది. అది అంతే.

ఎందుకు తాతయ్యా?

ఛీఛీ, వేరే పనీపాట లేదు- ఇదే ఉద్యోగం - మీ నాన్న నడుగు చెపుతాడు.

లేదు తాతయ్యా- కసరకు - ఈ కథ నాన్నకి తెలియదట - అంచేత నిన్నడుగుతున్నాను. మరి చూడు తాతయ్యా! ఈసారి 'బాల'కి పుట్టిన రోజుట - బలే బాగుంటుందిట - చెప్పవూ కథ? రాసిపంపుతాను 'బాల'కి!

ఏం భడవా! అదా నీ కథ! బాలకి రాస్తావా? సరే! అయితే చెబుదాలే. అసలు మంచి గుఱ్ఱాలు పడుకోవు. అలానుంచునే నిద్రోతాయి.

ఎందుకూ?

సొంతం చెప్పనీ మరి - దాని కడుపుదగ్గర దానికి మహా చక్కిలిగింతలు. అది నేలమీద పడుకోందంటే దాని కడుపు భాగము నేలని తాకాలి. నేలమీద పడుకోనేసరికి దానికి చక్కిలిగింతలు పెడుతుంది - నువ్వు ఒకచోటున పడుకుంటా వనుకో - ఎవరైనా వచ్చి నీకు చక్కిలిగింతలు పెడితే ఏంచేస్తావు?

చక్కిలిగింతలు పెడితేనా! నవ్వూ...కోపం అన్నీ వస్తాయి. పెట్టినవాళ్లని తన్ని నేను లేచి పోతాను.

హాఁ హాఁ అలాగే ఆ గుఱ్ఱాలు పడుకొంటే చక్కిలిగింతని పడుకోవు. కావాలిసొస్తే దాని కడుపు కింద చెయ్యిపెట్టి చూడు-మూతి పళ్ళు విరగ్గొట్టుతుందో లేదో!

అమ్మయ్యో! నేపెట్టను - నువ్వు అబద్ధం చెబుతున్నావు తాతయ్యా! కల్పించి కథ గట్టుతున్నావు. దానికి చక్కిలిగింతలూండవూ ఏమీ ఉండవ్.

ఎవరు చెప్పేరు లేవని? ఆ గుఱ్ఱా లప్పుడప్పుడు, పొట్ట నేల తాకకుండా, నేలమీద దొర్లుతాయి కాళ్ళని గిల గిలా తన్నుకుంటూ, సకిలిస్తూను-చూశేవా ఎప్పుడైనా?

ఓ—

మరి ఇంకేం. దానికి చక్కిలిగింతలు పెట్టుతుంది కాబట్టి అది సకిలిస్తుంది. ఆ చక్కలిగింతలకు ఓర్చుకోలేక అటూ, ఇటూ దొల్లి కాస్సేపటిలో, నేలని తన్నుకుంటూ, లేచేస్తాయి. తెలిసిందా?

ఓ! ఇప్పుడే ఈ కథ 'బాల'కి రాసేస్తా.


కుమరన్ వక్కపొడి




50 పాకెట్ల పొట్లము ఖరీదు రు. 0-5-3.

ఒక గ్రోసు పొట్లములు (ఒకకేసు) రు. 45/-

ఏజంట్లు కావలెను:

వివరములకు దిగువ ఎడ్రెసుకు వ్రాయుడు:

**The Allied Industries & Commercial Agencies,**

54, BADRIAN ST., MADRAS 1.

# వెన్నదొంగ మంచివాడే!

రచన: గుమ్మలూరు సత్యనారాయణ (మద్రాసు)

## శంకరం—తాత ఒకనాడు

శంకరం:- తాతా! ఈవేళ బడిలో మాస్టారు చక్కని కథ చెప్పారు.

తాత:- ఏమిటోయ్?

శ:- కృష్ణుడు - వెన్నముద్దల దొంగ - అందరిళ్లకు మాలాంటి పిల్లలతో దొంగపిల్లిలాగు పోయి ఉట్టిమీద కుండలలోని పాలు - పెరుగు కడుపునిండ తాగడం. బలే బాగుంది. మనింట్లో ఉట్టె లేదు - పాలకుండలూ లేవు, అదేం తాతా!

తాత:- మా చిన్నతనంలో వుండేవోయ్. ఇంట్లో ఒక ఆవో, గేదో వుంటే కావలసినన్ని పాలు. ఇది పెద్ద పట్నం కదూ. అంచేత కడుపునిండా తాగుదామనుకుంటే మంచిపాలు దొరకవు. ఆవును పెంచుదామంటే కష్టం. మనకే ఇల్లులేదు - దానికికూడా పాక వేయడానికి చోటేదీ?

శ:- అయితే మనం పాలు తాగం?

తా:-మీ అమ్మమ్మగారింటికి వెళితే కావలసినన్ని పాలు - పెరుగు.

శ:- ఔను. మొన్న శలవులకి వెళ్ళేమే - రోజు చిక్కని తియ్యని పెరుగు అమ్మమ్మ వేసేది. ఇక్కడ ఒకనాడైనా అమ్మ వెయ్యదు. పాలివ్వదు.


తా:- ఇవ్వకేం - రోజూ కాఫీలో పాలను కలపలేదూ?

శ:- కాఫీలో కలుపుతే పాలు చేదయిపోతున్నాయి. ఆ చేదు విరగడానికి చక్కెర కలుపుతానంటుంది అమ్మ. పంచదార లేదు కదా అంత పోస్తే ఎలాగంటారు నాన్నగారు! మరి నువ్వు తాగవేం తాతా!

తా:- నా కలవాటు లేదు నాన్నా! బాలకృష్ణుడి కథ చదివేవు కదా - కృష్ణుడంటే నీకు సరదాయేనా—

భరణీ పిక్చర్సువారి ఛోటా ప్రొప్రయిటర్

మాస్టర్ భరణి (1 సం.)




"మా అమ్మ భానుమతికంటే నేనే బాగా నవ్వగలను. మా నాన్న రామకృష్ణారావు డైరెక్టుచేస్తున్న ఫిలుం 'రత్నమాల' లో నేను కూడా యాక్టు చేస్తున్నాను."—అంటున్నాడు మాస్టర్ భరణి.

# రేడియో తెలుగు పిల్లలు (మదరాసు)



(A. I. R. వారి అనుమతితో)

ప్రతి ఆదివారం ఈ పిల్లల ప్రోగ్రాం రేడియోలో వినండి.



చి॥ నిరుపమ — ప్రేమజ.

# విద్యాధనము

రచన: నాగవోలు వెంకట అప్పారావు (పాలకొండ)

పరులకు ఇస్తే తరుగును ధనము
పరులకు చెప్తే పెరుగును విద్య
దొంగల దోసగుల గురియగు ధనము
దొంగల దోసగుల దొరకదు విద్య
దానమొ, భోగమొ. నాశమె ధనము
పూనిక ప్రబలును విద్యా ధనము.


## కొత్త బట్టలు

బాలలు
పుట్టినరోజు నాడు
కొత్తబట్టలు తప్పవు

•

అందమే ఆనందం
ఆనందమే ఆట

రంగురంగు పువ్వుల పరికిణీలు —
రకరకాల గీరల చొక్కాలు
పిల్లలకు అందాన్ని ఇస్తాయి.

ఆటల్లో బట్ట చివిగిపోకుండా వుండాలంటే నేత గట్టిగా వుండాలి.

మంచి చేనేత గుడ్డలు

మద్రాసు కోఆపరేటివ్ చేనేత గుడ్డల
విక్రయ శాలలలో దొరకును.

మద్రాసు హాండ్‌లూం వీవర్సు ప్రావిన్షియల్ కోఆపరేటివ్ సొసైటీ, లిమిటెడ్
6-ఎ. వుడ్సురోడ్డు, మౌంట్‌రోడ్డు, మదరాసు.


# —బాణంపిట్ట—>

రచన: పాలంకి రామకృష్ణరావు


III ఫారం, కాకినాడ.

'బాణంపిట్ట' అనే ఆట వస్తువును ఎవరికి వారు స్వయంగా తయారుచేసికోవచ్చు. ఇది చాల సులభమైన పని. అంతేకాదు, స్వయంగా తయారుచేసిన వస్తువుతో ఆడుకుంటే ఎక్కువ ఉత్సాహంగాకూడ వుంటుంది.

ఒక గుమ్మిడికాయ ముచికను గాని, లేక తేలికైన ఏదైనా కఱ్ఱ ముక్కనుగాని, ఈ బొమ్మలో




చూపిన ప్రకారము ఒక వైపు లావుగాను, రెండవవైపు సన్నంగాను చెక్కండి. ఒక అంగుళం నర తీగమేకు సంపాదించి దాని తల తెగకొట్టి ఆ వైపు సన్నంగా అరగతీసి ఈ బొమ్మలో చూపిన



విధంగా ఆ కఱ్ఱలో దిగకొట్టండి. పిమ్మట రెండు కాకి యీకలనుగాని, కోడిఈకలనుగాని మూడో బొమ్మలో చూపిన ప్రకారము ఆ కఱ్ఱకు సన్ననివైపు ఒక దారముతో కట్టెయ్యండి. అప్పుడు 'బాణంపిట్ట' తయారవుతుంది.

దీనిని పట్టుకొని ఎదురుగా నున్న ఏదైనా బల్లవైపు విసిరితే, దానిని మనం ఏవిధంగా పట్టుకొన్నా సరే, ముల్లువైపే తిరిగి,



రివ్వునపోయి, బల్లకి గుచ్చుకొంటుంది. ఇది తమాషాగా వుండదూ ?

నిలువుగా ఒక బల్లను అమర్చి దానిపై ఒక చిన్న సున్నాను గీసి దాని కెదురుగా పిల్లలందరూ నిలిచి, ఒకరి తరువాత ఒకరు ఆ సున్నాలో గుచ్చుకొనునట్లుగ బాణాన్ని విసరడానికి ప్రయత్నించవచ్చు. అప్పుడు అందరికీ ఆనందం కలగడమే కాకుండా, గురికూడ కుదురుతుంది.


మీ భీమా విషయములన్నీ

ది యునైటెడ్ ఇండియా

లైఫ్ అస్యూరెన్సు కో. లిమిటెడ్,

వారిని అడిగి తెలుసుకొండి.

హెడ్డాఫీసు: మదరాసు.


ట్రస్టీలు: మదరాసు గవర్నమెంటు అఫిషియల్ ట్రస్టీ.

పూర్తి వివరాలకు:

బ్రాంచి ఆఫీసు:

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, మద్రాసు.

లేక—హెడ్డాఫీసు, మదరాసునకు వ్రాయండి.




అనగా అనగా ఒక ఊరు. ఆ వూళ్లో ఒక కుమ్మరి వీధి. ఆ వీధిలో ఒక కుమ్మరివాడు, కుమ్మరివాడంటే తెలుసును కదూ-కుండలుచేసి అమ్మేవాడే వాడినే కుమ్మరివాడంటారు. ఆ కుమ్మరివాడికి ఒక కొడుకు ఉండేవాడు. ఆ కొడుకు ఉత్త అల్లరి కుర్రాడు. తండ్రిమాట వినేవాడు కాదు. ''కుండలు చేయడం నేర్చుకోరా''-అంటే, ఊ-హూ. పోనీ, బడికివెళ్లి చదువుకుంటాడా అంటే అదీ లేదు! ఎప్పుడూ వీధిలో బొంగరాలు ఆడుకొనేవాడు.

ఒకనాడు ఆ కుర్రాడిని తండ్రి కోప్పడ్డాడు: ''ఏమిరా - అబ్బాయీ! నీకు కుండలు చేయడం రాదు! బడికివెళ్లి చదువుకోవు! నువ్వు ఎందుకు పనికివస్తావు?... పోనీ, నేను తయారుచేసిన కుండలు కొన్ని తీసుకెళ్లి వీధిలో అమ్ముకొని రా!''—అని తండ్రి కూకలేశాడు.

కుర్రాడు ఓ నాలుగు కుండలు నెత్తిమీద పెట్టుకున్నాడు. వాళ్ల వీధిలోనే - అంటే కుమ్మరవీధిలోనే-ఇటూ అటూ తిరుగుతూ:

"కుండలో కుండలూ!
కుండలమ్మా కుండలూ!"

అని కేకవేశాడు.

అసలు ఆ వీధిలో అందరూ కుండలు చేసేవారే! అందరి ఇళ్లల్లోను కుండలున్నాయి. ఎవరు కొంటారు?...ఎవ్వరూకొనలేదు. అందరూ వాడినిచూచి నవ్వేరు. ''అబ్బే! కుమ్మరివీధిలో ఎవరైనా కుండలు అమ్ముతారా?'' - అని అందరూ పకపక నవ్వేరు.

# అఖండ విజయవంతమైన
# మరియొక ఘట్టము

1945-వ సంవత్సరములో

**సమకూర్చబడిన వ్యాపారము - ఒకకోటి 25 లక్షలు**

**పట్టాలయిన వ్యాపారము - ఒకకోటి 5 లక్షలు**

అద్వితీయమైన రెన్యూయల్ ఖర్చుల రేటు.

ఇట్టి లక్షణములతో దిన దినాభి వృద్ధి గాంచుచున్న
ఈ భీమా సంస్థ ప్రజా విశ్వాసమును చూరగొనినది.

★

ఏజెన్సీకిగాని, భీమా చేయుటకుగాని, వివరములకై వ్రాయుడు:

# ఆంధ్ర
# ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్.

హెడ్డాఫీసు - మచిలీపట్నం.

★

మా ఇతర ఆఫీసులు:

మద్రాసు, కలకత్తా, నాగపూర్, లాహోర్, అలహాబాద్,
జెంషెడ్‌పూర్, బర్హాంపూర్ (గంజాం), అనంతపురం,
ఎర్నాకులం, శికింద్రాబాద్ (దక్కన్), బెజవాడ, గుంటూరు.

# రామం భాష

రచన :
వడ్డాది సాంబమూర్తి
(విజయనగరం)

రామం, కమలాకరరావు ఇద్దరూ అన్నదమ్ములు. కమలాకరరావు ఎంతో మంచివాడు. బడికి సరిగా వెళిపోతూవుంటాడు. కాని, రామం వట్టి పెంకివాడు. ఆలశ్యంగా పక్కమించి లేస్తాడు.

రామంకి చదువు బాగా రాకపోయినా, "క" భాష బాగా వచ్చును. ఒక్క "క" భాషే కాదు. ఇంకా ఎన్నో గమ్మత్తు భాషలు వచ్చును. "చెట్టుమీద కాకి వాలింది" అనడానికి "కాకి మీద చెట్టు వాలింది" అంటాడు గమ్మత్తుగా.

వాళ్ళమ్మ, "ఏమిరా రామం ముఖం కడుక్కున్నావా?" అని అడిగితే-"ఓ! ముఖం నన్ను కడిగి అప్పుడే అరగంట అయింది"— అంటాడు.

తరవాత, వాళ్ళమ్మ చలిది అన్నం పెడుతుంది.

"అమ్మా! ఆవకాయ ముక్కకి నేనంటే ఎంతో ఇష్టం. ఆవకాయ ముక్కలోకి చలిదిఅన్నం వెయ్యవే"—అంటాడు.

భోజనం అయిం తరువాత వాళ్ళమ్మ తలదువ్వి బడికి పంపుతుంది.

రామం, కమలాకరరావు బడికి వెళ్తూవుంటారు. తోవలో రామం, అన్నని పిలుస్తాడు ఎందుకో. అన్న వినిపించుకోడు. "ఏమిరా ఎంత పలిచినా పిలకవూ!"-అని కోపంగా అంటాడు.

"ఎందుకూ?" అని అన్న అడుగుతాడు.

అప్పుడు రామం :

"నా పుస్తకాలు వకటికి వెళ్ళాలి ; నన్ను ఓమాటు పట్టుకోవురా"—అంటాడు.

ఇంక బడిలో :

8 మైళ్ళు 1 ఫర్లాంగు
220 ఫర్లాంగులు 1 గజము
3 గజములు 1 అడుగు
12 అడుగులు 1 అంగుళం

అని గబగబ మానంచెప్తాడు.

మేష్టారు బెంచీ ఎక్కిస్తారు.

ప్రక్కన కూర్చున్న కుర్రాడు నవ్వుతాడు.

"ఒరే! నేను నవ్వుతే నీతో చెప్పి మేష్టరుని తన్నిస్తాను జాగ్రత!"—అంటాడు.


సాయంత్రం ఇంటికి వస్తాడు.

వాళ్లమ్మ: "బాబూ! రామం, బాగా చదువుకున్నావురా?"—అని అడిగితే—

"కాకి బావ నక్క పాఠం వప్పచెప్పలేదని నన్ను మేష్టరు మీద బెంచీ నిలబెట్టారే!"—అంటాడు.

ఈ పెంకిభాష విని రామం నాన్నారు: "ఒరే రామం, ఇక ముందు యీభాష మాట్లాడితే నాలుగుగట్టిగా వీపుమీద వేస్తాను జాగ్రత్త!"—అంటారు. .

## కొడుకు



త్రిరంగా

రచన: ఎన్. డి. మహంతయ్య. విద్యార్థి (గద్వాల్)

# ★ పద్యాల్లో ప్రశ్నలు ★

## 1

"చెట్టు" మూడక్షరంబుల । చెలగు నందు
మొదటి యక్షరముఁ దీయ । భూషణమగు
కొసను జేర్చిన నద్దాని । గొండయగును
చెట్టుపేరేమి ? యూహించి । చెప్పుడింక ॥

## 2

మఱియు మూడక్షరంబుల । "తరువు" గలదు
నడుమ నొక యక్షరంబును । విడువ గోతి
యగును, దుదివీడ బాంధవ్య । మనగదనరు
చెట్టుపేరేమి ? యూహించి । చెప్పుడింక ॥

## 3


పుడమి మూడక్షరంబుల "పువ్వు" గలదు
వరుస జదివిన నదియొక । వ్యాధియగును
నడుమ నొక యక్షరంబును । విడువ చుక్క-
యగు, నదే పువ్వొ ? చక్కఁగ । నరయుడింక ॥

## 4

పైకి త్రిప్పిచూడ । బ్రాహ్మణుడై యుండు
తిరుగ ద్రిప్పిచూడ । తురకయగును
అవని జనులకెల్ల । నాహారమైయుండు
వస్తువెద్ది ? తెలుపవలయు మీరు ॥

పంపినవారు : పి. సి. నరసింహులు,
పెనగలూరు.

# బ్రహ్మచారి = 100



★★• బడిపంతులు ★•

బాలా! బ్రహ్మచారి అంటే యెవరో నీకు తెలుసునా? బ్రహ్మచారంటే పెళ్ళికానివాడని అర్థం. ఒక బ్రహ్మచారి నూరు కోతుల్తోటి సమానం అని సామెతుంది. అంటే బ్రహ్మచారి వట్టి అల్లరివాడన్న మాట. ఈ క్రింద కథ చదువు తెలుస్తుంది బ్రహ్మచారి సంగతి.

ఆనగా అనగా ఒకవూళ్లో అడ్డంగా ఒక యేరుంది. ఇవతల గట్టునుంచి అవతల గట్టుకి దాటడానికి ఒక పడవ వుండేది.

ఒకరోజుని ఆ పడవలో ఒక చీపుళ్ళమ్ముకునే అమ్మి, కోతితోసహా ఒక కోతిని ఆడించే వాడు, పెట్టెలో పాముతోటి ఒక పాములవాడు ఎక్కారు. అతనినికూడా పడవ ఎక్కించమని ఒక బ్రహ్మచారి అడిగాడు. బ్రహ్మచారి ఎక్కితే ప్రమాదం అని అతన్ని ఎక్కించవొద్దన్నారు మిగిలినవాళ్ళు. కాని డబ్బాశకొద్దీ పడవవాడు బ్రహ్మచారినెక్కించి వాడి చేతులు కాళ్ళు గట్టిగా కట్టేసి పడవలో ఒక చోట కూచోపెట్టాడు.

బ్రహ్మచారికేం తోచలేదు. వెంటనే చీపుళ్ళ కట్టలోనుంచి నాలుగు పుల్లలు పంటితో లాగి, ఆ పుల్లలు కోతి మొహంమీద రాశాడు. వెంటనే ఆ కోతి 'తై' అని గెంతి పామున్న పెట్టెమీద పడింది. ఆ పెట్టె మూత వూడిపోయింది. 'బుస్, బుస్' మంటూ పాము పడగెత్తి లేచింది. పడవలో వున్నవాళ్ళు కంగారుపడి అంతా ఒకపక్కకే వచ్చేశారు. పడవ ఒరిగిపోయి, నట్టేట్లో మునిగిపోయింది!

చూశావా, బ్రహ్మచారి చిలిపితనం యెలాంటిదో!

# చుక్కలన్నీ పువ్వులే

రచన : ఉ. లక్ష్మీకాన్తమ్మ (బాపట్ల)

పిల్లలూ! ఆకాశం మీదకు చుక్కలెట్లా వెళ్ళాయో? అసలు ఆ చుక్కల కథ ఏమిటో మీకు తెలుసునా? చెపుతాను వినండి మరి—

అనగా అనగా పూర్వం ఒక పెద్దమ్మ ఉండేది. ఆ పెద్దమ్మ కొక కూతురు. ఒకనాడు పెద్ద అడవిలోకి వెళ్ళి గంపతో గంపెడు మందారపువ్వులు ఏరుకొని వచ్చి ఎండలో పోసి కూతుర్ని కాపలా కూర్చోపెట్టి తాను పనిమీద వెళ్ళిపోయింది. ఆ బాలిక పదాలు పాడుకొంటూ, ఆడుకొంటూ సాయంత్రంవఱకూ మందార పువ్వుల దగ్గరే కాపలా ఉండి ఎప్పటికీ పెద్దమ్మ రాకపోయేసరికి ఎండిన పువ్వులు గంపకెత్తుకొని ఇంట్లోకి వెళ్ళింది. పొద్దు వాలి సంజ మసకగా ఉన్నప్పుడు పెద్దమ్మవచ్చి గంప చూచుకొన్నది. మందారపువ్వు ఎండ కెండి వరుగై గంపలో సగానికైంది. ముసలమ్మ వెంటనే కోపంతో చివ్వుమని తారామండలానికి లేచింది.

“గంపతో గంపనిండా మందారపువ్వు ఎంతో కష్టపడి నే నేఱుకొస్తే — అశ్రద్ధగా అటు ఇటు తిరిగి సరిగా కాపలా కాయక గాలికి సగం పోగొట్టావు, పాడు పిల్లా” అని తిట్టింది.

“లేదమ్మా నేనేం గాలికి పోగొట్టలేదు. దగ్గఱే కూర్చొన్నాను. ఒక్కపువ్వుకూడా పోలేదమ్మా” అని కూతురు సమా

ధానం చెప్పింది. అంతతో అవ్వ మతీ మండిపోయింది.

"ఆఁ కష్టపడి తెచ్చిన పువ్వు పాడుచేసింది కాక ఇంకా నా కెదురు సమాధానం చెప్తావా! ఉండు నీపనిచెప్తా. రాత్రికి తిండి కూడా పెట్టను నీకు. బోలెడంత సొమ్ము నష్టం చేశావు." అని ఫెళ్లున చెంపవాచేటట్లు కూతుర్ని చెంపమీద బలంకొద్దీ కొట్టింది.

"అమ్మో! అంటూ కూతురు గిలగిలా తన్నుకొని మంచంమీద పడిపోయింది. వెంటనే చెంప పెద్ద బూరెలాగావాచి పెద్దజ్వరం వచ్చేసింది ఆ రాత్రికి. "ఆఅమ్మా యికి అంతే కావాలి. మంచి ప్రాయశ్చిత్తం జరిగిందిలే" అని అవ్వ కూతురివేపు చూచిందే కాదు.

తెల్లవారిలేచి అవ్వ కూతుర్ని పలకరించకుండానే మళ్లీ అడవి లోకి వెళ్లిపోయింది. మళ్లీ గంపెడు మందారపువ్వులూ ఏరి ఇంటికికూడా రాకుండా అడవి లోనే ఎండబోసి ఈమాటు తానే కాపలా కూర్చొన్నది. ఎంతో జాగ్రత్తగా కళ్లన్నీ దగ్గఱ బెట్టు కొని మండు టెండలో అవ్వ కాపలా కాచింది. సాయంత్రం ఐంది. ఒక్క రెక్కకూడా అటూ ఇటూ పోలేదు. పోసినపువ్వు పోసినట్లే, వేసినపువ్వు వేసినట్లే ఉన్నది. ఒక్కపువ్వుకూడా పోనం తుకు అవ్వ ఎంతో సంతోషించి ఆ ఎండినపువ్వంతా గంపకెత్తింది. కాని ఆశ్చర్యం! మళ్లీ నిన్నటి లాగే పువ్వు గంపకు సగానికే వచ్చింది. పెద్దమ్మ పొందిన ఆశ్చ ర్యానికి అంతులేదు.

"ఎన్నికళ్లతో కాపలా కాచినా పువ్వు సగానికేవచ్చిందే! ఎండితే పువ్వు వరుగై తరుగు తుంది కాబోలు! అయ్యో! ఎంతమొత్తుకొన్నా కాదని, పాపం అమాయకురాలిని చెంపవాచేట్లు కొట్టానే. జ్వరంకూడా వచ్చిందే పాపం బిడ్డకు! నాబిడ్డ ఏం జేస్తూందో! జనుపుజ్వరం కాబట్టి ఈపాటికి జ్వరం తగ్గిపోయి ఉండ వచ్చు. పాపం. రాత్రినుండీ

అన్నంకూడా లేదు. తొందరగా వెళ్లి నీళ్లుపోసి అన్నంపెట్టి అలుపు దీర్చాలి'' అని అవ్వ పశ్చాత్తాప పడింది. జరిగిన నిజం తెలుసు కొనేసరికి బిడ్డమీద ఎక్కడలేని ప్రేమా ఉట్టిపడింది అవ్వకు!

''నాబిడ్డకు మల్లెపూవులంటే ఎంతో ప్రేమ. ఇన్ని మల్లెపూ వులు తీసికొనివెళ్లి బుజ్జగించి జడ వేస్తా'' అనుకొంటూ అవ్వ మళ్లో చిన్నబుట్టకు బుట్టనిండా మల్లెలు కోసుకొని తలమీద మందార పూలగంపా, ఆ గంపలో మల్లె పూవులతట్టా పెట్టుకొని కూతుర్నే తలచుకొంటూ ఇంటికి చేరింది.

కాని ఏమిలాభం! ఇంట్లో అడుగుపెట్టేటప్పటికి పెద్దమ్మ గుండె గతుక్కుమన్నది. కూతురు ఇంట్లో కనబడలేదు. 'అయ్యో నాకూతురా ఎక్కడికి వెళ్లావే. నామీద కోపం వచ్చిందా? ఈ కోపదారి అమ్మదగ్గఱ ఉండడ మెందుకని నన్నువదిలి వెళ్లిపో యావా?'' అని అవ్వ ఇల్లంతా వెతికింది. చుట్టుప్రక్కల అంతా వెతికింది. బిడ్డ ఎక్కడా కనబడ లేదు. అవ్వకు భయంవేసింది. సందెచీకట్లు దట్టంగా క్రమ్ముకొని వస్తూన్నా పిల్ల ఇంటికి చేరలేదు. అవ్వకు ఆత్రం ఎక్కువైంది. రాత్రినుండీ అన్నం ఆహారం లేక పిల్ల యెక్కడకువెళ్లిందో, శోష వచ్చి ఎక్కడేనా పడిపోయిం దేమో అని అవ్వ దీపం ఒక చేత్తో, మల్లెపూవులగంప ఒక చేత్తోపుచ్చుకొని దొడ్లూ, తోట లూ, గుంటలూ, కోనేర్లూ, మిట్ట లూ, పల్లాలూ, కొండలూ, కోనలూ, పొలాలూ, గిలాలూ అన్నీ వెతకడం మొదలుపెట్టింది. ఎంత వెదకినా, ఎక్కడా పెద్ద మ్మకు బిడ్డ కనబడలేదు. అవ్వకు బిడ్డమీద ప్రేమకొద్దీ, తనుజేసిన అపరాధం తలపునకు వచ్చినకొద్దీ, బిడ్డను తనే చేతులారా చంపు కొన్నానే అనే ఆలోచన బల మైనకొద్దీ, బిడ్డ ఎక్కడైనా పడి చచ్చిపోయిందేమో అన్న ఆలో చనతోచి మతిచెడి పిచ్చెత్తింది.

అల్లాగే అవ్వ తిరుగుతూ ఉంది. ఇంక ఆఖరుకి 'ఓ నా బిడ్డా! ఇవిగో మల్లెపువ్వులు. నీ కిష్టమైన పువ్వులు. ఈ పువ్వు


కైనా తీసుకో. నీవులేనిదే నేనెందుకూ, ఈ మల్లెలెందుకూ, ఆకాశంలోఉన్న ఓనాబిడ్డా! ఇవిగో, ఇంద. నీ పువ్వులు నీవే తీసుకో'' అంటూ బుట్టెడుపువ్వులూ అల్లా ఆకాశానికి ఎగరేసింది.

మహాప్రసాదం అంటూ ఆకాశంలోఉన్న ఆ బిడ్డ అందుకొన్న దాపూలను.

అవే చుక్కలయ్యాయి. చంద్రుడిలోఉన్న ఆపాప నవ్వుకొంటూ ఆనందించింది.

తెలిసిందామరి! ఆకాశంలో చుక్కలంటే ఏమిటో. ఇది ఒక కథ.

## అంకెల బొమ్మ



బొమ్మ రచన: కె. రాజలక్ష్మి (14 సం॥)



# పాఠాల హిందుస్తాని

[గురువు : నండూరి సోమరాజు శర్మ]

## హిందీ మాట—తెలుగు అర్థం

నౌ = తొమ్మిది

పా = పొందు

పీ = త్రాగు

భీ = కూడ

మాఁ = అమ్మ

మేఁ = అందు; లో

మైఁ = నేను

యా = లేక

యే = వీరు

యొ = ఈ విధముగా

రో = ఏడ్చు

లా = తెచ్చు

లీ = తీసుకొనెను

లే = తీసుకొను

లో = తీసుకొనండి

వె = వారు; అవి; ఆ

సీ = కుట్టు

సో = నిదురించు

సౌ = నూరు

హాఁ = అవును

హూఁ = ఉన్నాను

హై = ఉన్నాడు; ఉన్నది

హైఁ = ఉన్నారు; ఉన్నవి

హో = ఉన్నారు.

### రెండు అక్షరాలు

అచ్ఛా = మంచి

అజీ = ఏమండీ

అరే = ఒరే

అస్సీ = ఎనభై

ఆఖ్ = కన్ను

# కర్షకా!



రచన:
అమలాపురపు భాస్కరరావు

కోడి కూయగ నిదుర మేల్కొని
తోడి రైతుల తోడి కొంచును
చేడె బిడ్డల వెంట బెట్టుక
పొలము పోయెడు కర్షకా!

♦ ♦ ♦

నేల నంతయు సరిగ దున్నియు
మేలు విత్తుల నాటఁజేసియు
చాల పంటల పండ జేసెడు
కష్ట జీవివి సోదరా!

♦ ♦ ♦

నీదు కష్టము హృదిని దలపక
స్వార్థ పరులగు భూమిస్వాములు
వాదులాడియు పంటనంతను
అనుభవింతురు కర్షకా!—

♦ ♦ ♦

విసిగి నాగలి నీవు వీడిన
అసువు వీడును ప్రాణి కోటులు
అనెడి విషయము నెరుగ వోయీ
ఆంతరంగిక సోదరా!



# లివర్ వ్యాధి

## కుదుర్చుటకు సాధ్యమైనది

పసిపిల్లల లివర్ వ్యాధి చూచి భయపడవలసిన దినములు గడిచినవి. ఈ వ్యాధి బాగా ముదరని పక్షములో, అమూల్యమైన యొకజీవితాన్ని కాపాడవచ్చును.

**అనుమానించవలసిన లక్షణములు.**

అప్పుడప్పుడు జ్వరము తగులుట, మలబద్ధకము, లేక విరోచనములు లేక వాంతులు అగుట, ఆకలి లేకపోవుట. కడుపు పెద్దదగుట, చురుకుగామంతక చిరచిరలాడుట.



**ప్రారంభములోనే జాగ్రత్త పడవలెను.**

అశ్రద్ధ చేసినా, సరియైన చికిత్స లోపించినా అపాయము కలుగును.

# జమ్మివారి లివర్ క్యూర్


చంటి పిల్లల లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు.

అన్ని చోట్లను దొరకును. దిగువ అడ్రసులలో వైద్యసలహా పొందుడు.

**జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్.**

లివర్ క్యూర్ క్లినిక్ అండ్ ఆఫీసు.

మైలాపూరు, మద్రాసు - బిగ్ వీధి, కుంభకోణం - తెప్పకుళం, తిరుచునాపల్లి - ఆర్కాట్ శ్రీనివాసాచారి వీధి, బెంగుళూరు సిటి.


ఆంధ్ర మహిళా సభ బృందం
"సుభద్రార్జునీయం"
రికార్డులు
N.18802, N.18803 & N.18804.
6 భాగములు
"HIS MASTERS VOICE"
"హిస్ మాస్టర్స్ వాయ్స్"

# ★ నా మాట వింటారా? ★

అబ్బాయిలూ! అమ్మాయిలూ!
ఆలకింపుడీ నామాట
ఇదిగో చెప్పెద వినరండు
ఈమాటలను వినిపొండు
ఉన్నమాటనూ చెప్పేస్తాన్!
ఊఁ....చెప్పమన్నారా?
ఎందరందరూ వచ్చారా?
ఏం? చెప్పేసేదా!
ఐస్ అయిపోతార్ వింటేనూ!
ఒప్పుకుంటారా మరి!
ఓర్మితో వినండి ఇది
ఔనని విని అనాలి
అందరూ; అయితే ఏమీలేదూ!!

రచన : అవసరాల రామకృష్ణారావు, (తుని)

# నదులమీద ప్రయాణం


| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జీ | లం | బ్ | గో | దా | వ్ | రి |
| ష్ణ | చే | నా | మ | రి | వే | కా |
| కృ | ల్ | బ | హో | న | ది | స |
| ము | న | చం | సిం | ధు | న | ర |
| య | జ్ | ట్లె | గం | ద | ర్మ | స్వ |
| వి | రా | స | గా | భ | ద్రా | తి |
| గ | భ్ | ద్ర | స్ | యా | వ | పె |
| తుం | తి | పి | త | బి | తి | న్నా |





బాలా! ఈచదరంలో మన హిందూదేశమందలి నదులు, ఉప నదులు ఉన్నాయి. ఒక నదియందుగాని, ఉపనదియందుగాని బయలుదేరి, దారితప్పకుండా ప్రయాణంచేసి అన్ని నదులను దాటి రాగలవా? సరియైనచోట బయలుదేరు.

ఎన్. సి. హెచ్. వి. రామావతారం (ఆరవఫారం) ఏలూరు.




పిల్లల
లేత శరీరమును
బహు శ్రద్ధగా
కాపాడాలి.

★

సుప్రసిద్ధ
టాల్కం పౌడర్

బోరాటాల్క్

శరీరమును అతి కోమలముగా నుంచును. మంచి సువాసన గల యీపౌడరు పాపాయిల మెతని పట్టువంటి శరీరమునకు హానిచేయదు.

# BORATALC

ఇది బొంబాయి నేషనల్ ట్రేడింగు కంపెనీ వారి తయారు

ఏజంట్లు:-

## వి. సి. రామలింగం అండ్ సన్సు

2/422, టంకసాల వీధి- జి. టి. మదరాసు.

# నవ్వుల పెట్టెలు



రచన: సో. వెం. రామమూర్తి

---

మా తాత తెచ్చాడు
మంచిపెట్టెలు రెండు —
రెండింటి తీరొకటి,
రెండింటి రంగొకటి —

కాని ఒక పెట్టెలో నవ్వులేనంట,
కిచకిచా పకపకా నవ్వులేనంట!

రెండవది కోపాల, తాపాల పెట్టె!—
చర్రులూ, బుస్సులూ, ఖస్సులేనంట—
ఓర్వలేని తనాలు, ఓంద్రింపు లంట!
నవ్వుల పెట్టెనే తెరవండి మీరు,
బిగువుగా మూయండి కోపాలపెట్టె
బీగము వేయండి బింకంబుగాను—

వేసి నడి సముద్రాన్ని
తోసివేయండి —

హహహ! హిహిహి! నవ్వులే మీకు
చర్రులూ, బుస్సులూ, సంద్రానికండి.




## ★ "తోకకి తాంబై" ★

రచన: వినాయక్

అనగనగా ఒక ఊళ్లో ఒక నక్క ఉండిట. ఆ నక్కకి ఒక రోజున మంచి పాయసం తాగాలని కోర్కె కల్గిందిట. కాని ఎలాగ? పాయసం తాగటం తెలుసుకొని, ఎలాగ కాచాలో ఏవేవి కావాలో ఆ సంగతులేవీ తెలియవు. అందుచేత తిన్నగా బైలుదేరి ఒక కుందేలు ఉండెను ఆ చుట్టుపట్ల అక్కడికి వెళ్ళింది. ఈ నక్కని చూచేసరికి కుందేలు హడిలిపోయింది. ఇదెందుకొచ్చిందిరా అని! కాని నక్క మంచి వినయంతో దగ్గరికి వెళ్ళి, "కుందేలు బావా! కుందేలు బావా! నా కొక కోరికుంది. అది తీర్చటానికి నువ్వే సమర్థురాలివి. ఎలాగైనా నెరవేర్చాలి" అంది.

కుందేలంది: "అయ్యో అంత కన్నానా; నీకన్న కావలసినవాళ్లెవరున్నారు గనక; నాకు వీలైతే తప్పకుండా తీరుస్తాను" అంది.

"ఆ! ఏంలేదు. కొంచెం పాయసం చేసుకుని నువ్వు సగం, నేను సగం తాగాలని ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను; ఈ రోజున కాస్తావా" అంది నక్క.

"ఓస్ ఇంతోటి మహాభాగ్యానికి ఇంతగా అడగాలా; పాలు, పంచదార, బియ్యం తీసుకురా; నీకు కావలసినంత కాచిస్తాను" అని కుందేలు చెప్పింది.

సరే అని బైలుదేరింది నక్క, వాటికోసం వెతకటానికి. కాని ఎక్కడ దొరుకుతాయి! ఆఖరికి ఒక చెరువుదగ్గర

కెళ్ళింది. అక్కడ రాజుగారి ఆవుల కాపరి రాజుగారి ఆవుల్ని కాస్తున్నాడు. ఆవులున్నాయి కాని పాలు ఇమ్మంటే వాడు ఊరికే ఇస్తాడా? అందుకోసం ఒక ఉపాయం ఆలోచించింది. తిన్నగా ఆ చెరువుదగ్గిర కెళ్ళి, అందులో తన ముక్కు పెట్టి వున్న నీళ్ళన్నీ జుఱ్ఱుమని పీల్చేసింది! దాంతోటి రాజుగారి ఆవులికి నీళ్లు లేక 'అంబా' అని ఒకటే అరుపు. అది చూసి ఆవుల కాపరి నక్క దగ్గిరకొచ్చి, "ఓసి నీ యిల్లు బంగారంగాను! ఇదేవిటి, నువ్వేది అడుగుతే అదిస్తాను. ఆవులకి మాత్రం నీళ్లు వొదిలిపెట్టు" అన్నాడు. నాకు ఒక కుంచెడు పాలు, ఒక ఆవు కావాలంది నక్క. సరే అలాగేనని, సరే ఆలాగే నీకు కావలసిన ఆవుని కోరుకోమన్నాడు. ఒక ముసాలి ఆవుని చూపించి అది కావాలంది. ఆ తర్వాత కుంచెడు పాలు పుచ్చుకుని, మళ్ళీ చెరువులో నీళ్లు వొదిలేసింది.

ఆ ముసలి ఆవుని తోలుకెళ్ళి దాని తోక కోసేసింది. తర్వాత దాన్ని మళ్ళీ జిగురుతో అంటించి ఆ చుట్టుపట్లేవున్న ఒక బురద గుంటలోకి తోలుకెళ్ళింది ఆ ఆవుని. ఆవు పాపం ఆ బురదలో చిక్కుపడి ఇటు అటు కదల్లేక పోయింది. ఇంతట్లోకి ఆ త్రోవనే ఒకడు బుట్టడు పంచదార తీసుకువెడుతున్నాడు. నక్క వాడిదగ్గర కెళ్ళి "ఏమయ్యోయి రాజుగారి ఆవు ఇక్కడ బురదలో చిక్కుపడిపోయింది. దాన్ని బైటకి లాగావంటే రాజుగారు నీకు ఎంతేనా బహుమతి ఇస్తారు. నే కూడా సాయంచేస్తాను రావలసింది" అంది.

బహుమతీ వస్తుంది కదా అన్న సంతోషం కొద్దీ వాడు బుట్ట అక్కడ పెట్టి చక్కావచ్చాడు. నక్క కొమ్ములు పట్టుకుని, వాడిని తోక పట్టుకోమంది. సరే అని వాడు తోక పట్టుకుని లాగే సరికి అది తీరా చేతిలోకి ఊడి చక్క వచ్చింది. 'అయ్యో అయ్యో ఎంతపని చేశావు? నీ సంగతి రాజుగారితో చెప్తా వుండు' అని వాడిమీద పడింది నక్క. ఇదేం ఖర్మంరా బాబు అనుకుని వాడు గబగబా వెళ్ళిపోయాడు. 'తోక్కి తోంభై,



తోక్కీ తొంభై' అంటూ వాణ్ణి వెంబడించింది నక్క. ఆఖరికి వాడు ఆపంచదార బుట్ట అక్కడ వొదిలేసి ఒకటే పరుగు! అది తీసుకుని, ఊడిపోయిన తోక ఆవుకి మళ్ళీ అతికించింది.

కొంచెం సేపటికి ఒక కాపు, కావిడినిండా బియ్యం పోసుకుని ఆ దారినే వెడుతున్నాడు. అతన్ని పిలిచి రాజుగారి ఆవు బురదలో దిగబడింది. పైకి తీశావా నీ కేంతేనా బహుమానం ఇప్పిస్తాను రమ్మంది. అతను వెళ్ళి తోకపట్టుకు లాగేసరికి మళ్ళీ ఊడి చక్కవచ్చింది. వాడు తెల్లపోయి చూస్తూ తన బియ్యం కావిడి దగ్గరికి చక్కా వచ్చాడు కాని నక్క ఊరుకుంటుంది! 'తోక్కీ తొంభై, తోక్కీ తొంభై' అని వాడిమీద కెళ్ళేసరికి బియ్యం కావిడి అన్నీ అక్కడ వొదిలేసి అదే పరుగు!

సరే మన నక్క ఆ బియ్యం, పంచదార, పాలు అన్నీ తీసుకుని కుందేలు దగ్గరకి వచ్చింది. కుందేలు ఇన్ని తాటాకులు పోగుచేసి పాయసం కాచిపెట్టింది. నక్క, కుందేలు హాయిగా, కడుపునిండా పాయసాన్ని తాగాయి.



# ది నాగపూరు పయనీరు
## ఇన్‌షూరెన్సు కంపెనీ లిమిటెడ్

[స్థాపితము : 1921]

ప్రధాన కార్యాలయము :

పయనీర్ బిల్డింగ్స్

నాగపూరు సి. టి.

మద్రాసు బ్రాంచి :


## నెం. 3, తంబుచెట్టి వీధి,

జి. టి. మదరాసు.

ఏటేటను నాగపూరు పయనీరు ముందంజ వేయుచున్నది. తనతోటి కంపెనీలను మించి అభివృద్ధి కనబరుస్తున్నది.

నిరంతరాభివృద్ధి పొందుతున్న ఈ కంపెనీలో జీవితభీమా చేసి తగిన రక్షణ చేకూర్చుకొనండి.

**ఆకర్షణీయమైన షరతులపై ప్రతినిధులకు సౌకర్యము లివ్వబడును.**



# * వాన *

సలసల కిరణము సోకంగా
మలమల జలములు మరగంగా
అలనల ఆవిరి లేవంగా
మెలమెల మేఘము పట్టంగా
చల్లని గాలులు వీవంగా
మెల్లగ దుమ్మూ రేగంగా
తళతళ మెఱపులు మెఱయంగా
ఫెళఫెళ ఉఱుములు ఉఱుమంగా
గలగల ఆకులు కదలంగా
జలజల చినుకులు కురియంగా
వడవడ వడగలు రాలంగా
ధడధడ పిడుగులు జారంగా
హోరున కాల్వలు పారంగా
భోరున వర్షము కురిసెనుగా !

రచన : కోడూరి సుబ్బారావు
(కొవ్వూరు)

# బాలలకో పాట!

రచన: మాస్టర్ సాలూరు రాజేశ్వరరావు

(జమినీవారి మ్యూజిక్ డైరెక్టరు)

---

**రాగం—హిందూస్థానీ కమాస్; తాళం—తిశ్రగతి**

పల్లవి:

(కై)

గ మ ప ద సా । <u>ప ద ని ద</u> ప మ గ రి ।
రా . వె స ఖీ । రా . . . జతనయ ।
స గ రి గ పద । మా ; ; ।
పెం . డ్లి చూ . డ । గా . .
గ రి గ పా ద । సా ; ; । , , గ మ ప ద సా ॥
పెం . డ్లి చూడ । గా . . । , , రా . వె స ఖీ ॥

అనుపల్లవి:

(కై)

పా ద స రి గ । సా ని ద పా
పండ్లు పసుపు । కుంకుమమూ

కై

మ ద ద ద <u>ద ని రి స</u> ।
ప , ల్లైములో . . . ।

---

(కై)
ని ద ప గ మ ద ప పా ।
పో . సి తే . . . వె ।
మ గ రి గ్గ పా ద । సా స రీ రి గ స ।
పెం. . . డ్లి చూడ । గా అ ఆ అ ఆ అ ।

(కై)
ని ద ప మ గ రి గ్గ । పా ప దా ద స ప ।
పెం. డ్లి చూ . . డ । గా అ ఆ అ ఆ అ ।
ద ప మ గ రి గ సా ; ; । గ మ ప ద సా
పెం. డ్లి చూ. డ గా ; ; ॥ రా అవెసఖీ ॥

చరణం :

స గ గా గ మ । ప ప పా స గ ।
చిరమంగళ । కరమేశురు ।

(కై) (కా)
మ ద దా ద ప । ప ద నీ దా స ని ।
చి ర ద ం ప తి । ప్రే . . మా ప రి ।
స రి రీ రి గ । స రి మ గ రీ గ రి
ణితయావ్వన । ఫలమే . గా . .

(కా)
స రి స ని ప ద । సా ప ద స రి
పరిణయ సుఖ । మే ఆ అ అ ఆ
గా ; రి స । రీ ; స ద ।
ఆ ; అ అ ఆ ; అ అ
సా ద ప గ మ పా ; ; ॥ గ మ ప ద సా ॥
ఆ అ అ అ అ ఆ ; ; ॥ రా అవెసఖీ ॥

# ఇది చదవకండి

(రచన : దంటు వెంకటరమణమూర్తి, ఐదోక్లాసు, మండపేట)

బ్రాల చదివాను. కథరాయాలనుకున్నాను. కాగితంకోసం వెదికాను. కనపడలేదు, నాన్న నడిగాను. కంట్రోలు వచ్చింది కాగితాలు లేవన్నాడు. అన్నయ్య పుస్తకంలో కాగితం చింపాను– మరి పెన్సలో ? దానికోసం యిల్లంతా వెదికాను. దొరకలేదు. అమ్మ సందుగపెట్టిలో మొన విరిగిన పెన్సలు దొరికింది. అది చెక్కాలి కాదూ ? కత్తిపీటకోసం చూచాను. అమ్మ కూర తరుగుతోంది. అక్కడే కూర్చుని చెక్కడం ప్రారంభించాను. మా అమ్మ నెత్తిమీద కొట్టింది. చెయ్యి తెగింది. నాన్న కేకలు వేసి అమ్మని తిట్టాడు. పెన్సలు చెక్కియిచ్చాడు, ఇంక కథవ్రాయాలి కదూ !

ఏమి రాస్తావ్ కాగితం కలం పుచ్చుకొని బయలుదేరావు, అన్నాడు నాన్న.

కరిణీకం చేస్తాడుట, అన్నాడు అన్నయ్య.

పెళ్ళి జమాఖర్చు వ్రాస్తాడుట నాన్నా. అంది అక్కయ్య.

పత్రికకి కథలు వ్రాస్తాడుట పెద్దవాడవుతాడట అంది అమ్మ.

ఏడిసినట్టే వుంది అన్నాడు నాన్న. అప్పుడు యేడవాలని నిజంగా బుద్ధిపుట్టింది.

కథ యేమైనా ఆలోచించావా అన్నాడు అన్నయ్య. తలకాయ అడ్డంగా తిప్పాను - అయితే జరిగినదంతా వ్రాయి అదే మంచి కథ అవుతుంది అన్నాడు నాన్న. నిజం అనుకొని వ్రాసి పంపించాను. బాగుండకపోతే చదవకండి.

## పోలికలు



# తమ్ముడు



మాతమ్ముణ్ని చూశారా ?
మంచి బాగా వుంటాడు
నల్ల నల్లగ ఉంటాడు
గెంతుకుంటూ వస్తాడు
నేనూ తోడిగినట్లుగా
లాగూచొక్కా కడ్తాడు
టోపీ నావలె పెడ్తాడు

ఉదయం నాతో లేస్తాడు
స్కూలుకి కలసీ వస్తాడు
ఇరవైనాలు గ్గంటలూ
నన్నూవదలీ పోలేదు
ఉదయం పడమర వేపున,
సంధ్యని తూరుపుదిక్కున,
నడిచీ తోడుగ వుంటాడు
నా గాలిపఠం చూస్తాడు
తానూ ఒకటెగిరిస్తాడు
బంతులు తానూ కొడ్తాడు
చీకట్లో దాగుంటాడు!
చిన్ని చిన్ని తమ్ముడు—
"అమ్మా, అమ్మా, ఓ యమ్మా !
తమ్ముడు నాతో పలుకడేం ?"
అంటూ అమ్మని అడిగేను.
అమ్మ నవ్వుతూ చెప్పింది :
"తమ్ముడు కాదుర అబ్బాయి
నీ నీడే, నీ నీడేనోయ్"

(హిందీనుంచి)

రచన : సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ.

# బాలస్నేహితులు



మణి — రంజన్

(రాజామణి—చిత్తరంజన్)



చి॥ శివమహేశ్వరమ్మ

(ఆదవాని)



చి॥ బి. యన్. విజయ

(మదరాసు)

వెళ్ళామండి. బజారులో సూది కొన్న తర్వాత దాన్ని యింటివరకూ మొయ్యడం ఎవరు అన్న సందేహం వచ్చింది.

పర:-గట్టి సందేహమే. ఏంచేశారేమిటి?

సత్యా:-అప్పుడు ఆ సూదిని ఒక దుంగకు గుచ్చి ఆ దుంగను నలుగురం ఇంటికి మోసుకు వచ్చేసరికి ఆ సూది ఎక్కడో పడిపోయి మళ్ళీ కనపడ లేదండి.

పర:-పోనీలే. పోతే పోయింది కాని దీనివల్ల మీరో పాఠం నేర్చుకున్నారు. ప్రతీ కష్టం కూడా నలుగురూ పంచుకోవాలి కాని ఒక్కడి నెత్తిని పెట్టి చూస్తూ కూర్చో కూడదు. తెలిసిందా?

సత్యా, నిత్యా:-తెలిసిందండి.

పర:-సరే ఇవాళకి ఈ పాఠం చాలుగాని మీరు ఒక్కపని చెయ్యాలి తెలిసిందా?

నిత్యా, సత్యా:-తెలియలేదండి.

పర:-దొంగలూరు సోమయాజులుని మీ రెరుగుదురు కదూ?

నిత్యా:-ఆ బొర్రముక్కు చిన్న బొజ్జ ఉన్నాయనేనాండి?

సత్యా:-మన ఇంటికి వచ్చి కంది పప్పు పచ్చడి తెగతిన్నాడూ ఆయనేకదండీ?

పర:-ఆయనే, ఆయనకి నేను రెండు వందల రూపాయలు ఇయ్యాలి. మీ రిద్దరూ వెళ్ళి ఆ సొమ్ము ఆయనకి ఇచ్చి రావాలి. తెలిసిందా?

నిత్యా, సత్యా:-తెలిసిందండి.

పర:-భోజనంచేసి బయలుదేరుదురుగాని రాత్రివేళ ప్రయాణం చెయ్యవద్దు. ఎక్కడ సాయంత్రం అయితే అక్కడ పడుకోండి. తెలిసిందా?

సత్యా, నిత్యా:- తెలిసిపోయిందండి.

(శెట్టి ప్రవేశిస్తాడు)

శెట్టి:-ఏమిటండి గురువుగారు ప్రయాణం అంటున్నారు?

పర:-అబ్బె! ఏమీ లేదోయ్ శెట్టీ. దొంగలూరు సోమయాజులు గారికి నేనో రెండువందలు బాకీ ఉంటే వీళ్ళ చేతికిచ్చి పంపుతున్నాను.

శెట్టి:-దొంగలూరాండి? అక్కడ

నాకుకూడా పని ఉంది. నేనూ వస్తాను.

ర:-అయితే ఈ మధ్యాహ్నమే ప్రయాణం. త్వరగా తెమలాలి.

శెట్టి:-సరే.

(తనలో) వెధవదారి అంతా అడివి. పైగా దొంగలు. వీళ్ళు తోడువుంటారు కాబట్టి నాదగ్గర డబ్బుకు ఏమీ ఫరవా ఉండదు.

శెట్టి వెళ్ళిపోతూంటే తెరపడుతుంది.)

——

(తెరముందు)

[ఒక ఊరులో ఒక వీధి. నిత్యానందం, సత్యానందం, శెట్టి నడుస్తూంటారు. ఒక చోట ఆగి]

శెట్టి:-అబ్బాయిగారూ, సాయంత్రం అవుతోంది. ఈ రాత్రికి ఈ వూళ్ళో ఆగి ప్రొద్దుటే ప్రయాణం సాగిద్దాం. ముందర అంతా అడివి.

నిత్యా:-అబ్బే, అదేమీ కుదరదు. ఎక్కడ సాయంత్రం అయితే అక్కడే పడుకోమని గురువుగారి ఆజ్ఞ. మీరడానికి వీలులేదు.

శెట్టి:-ముందరకి వెళ్ళితే అంతా అడివి. దొంగలమయం.

నిత్యా:-అయినా సరే. గురు ఆజ్ఞ జవదాటడానికి వీలులేదు. ఎక్కడ సాయంత్రం అయితే అక్కడేకాని ఇంకో చోట పడుకోడానికి వీలులేదు. నీ కంత భయమైతే నువ్వొక్కడివే ఇక్కడ ఉండి రేపు బయలుదేరి రా. మేం వెళ్ళిపోతాం.

శెట్టి:-ఏదో ఒకటి అవుతుంది. నడవండి పోదాం.

2 వ రంగం

(తెరయెత్తగా ఒక అడివి ప్రదేశం కనబడుతుంది. శిష్యులు, శెట్టి ఒకచోట నిల్చుని ఉంటారు.)

నిత్యా:-సాయంత్రం అయింది. ఇక్కడ పడుక్కుందామా?

శెట్టి:-ఈ అడివిలోనే! ఇంకో కొంచెంసేపటికి దొంగలు-

నిత్యా:-ఇక్కడ ఏమైనాసరే—పడుకోవలసిందే. అది గురువుగారి ఆజ్ఞ.

శెట్టి:-సరే అయితే. ఇదేదో కొంపముంచేటట్లే ఉంది. మీరిక్కడ పడుకోండి.

ఏది ఎటువచ్చినా మంచిది. నేను ఆ తూములో పడుక్కుంటాను.

(శెట్టి తూములో పడుకుంటాడు. శిష్యు లిద్దరూ బయటే పడుకుంటారు. కొంచెంసేపు నిశ్శబ్దం. మెల్లిగా అడుగులు వేసుకుంటూ ఇద్దరు దొంగలు ప్రవేశిస్తారు. ఇద్దరు శిష్యుల్నీ పరకాయించి చూస్తారు.)

1వ దొంగ:-ఎల్లా పడుక్కున్నారో ఎద్దుల్లాగ. వీళ్ల దగ్గర ఏమైనా ఉందేమో చూద్దామేమిటి?

2వ దొంగ:-అంగోస్త్రం గాళ్ళు వీళ్ళ దగ్గర ఏముంటుంది. ఉంటే అంత ధైర్యంగా ఇక్కడ ఎందుకు పడుక్కుంటారు? పోదాం రా.

(దొంగలు వెళ్లిపోబోతూంటా శిష్యులిద్దరూ లేస్తారు)

నిత్యా:- ఏమయ్యోయ్ ...
మనిషీ! ఏమన్నావు? మ...
అను!

2వ దొంగ:-ఏం బాపనయ...
అంత గీర్వాణంగా మాట్లా...
తున్నావు? అంగోస్త్ర...
గాడివి నీ దగ్గర ఏముంటుం...
అన్నాను.

నిత్యా:-అల్లాగా. చూడు, ...
దగ్గర యేమీ లేదనుకుం...
న్నావు. నా దగ్గర రెండు...
దల రూపాయలు ఉన్నాయి...
నీకు నమ్మకం లేకపోతే ...
తూములో పడుక్కున్నా...
ఆ కోమటిని అడుగు.



(దొంగలిద్దరూ ముక్కుమీద వేలు వేసుకుంటారు.)

దొంగలు:-మీదగ్గరవున్న డబ్బు అంతా ఇచ్చివేయండి! ఇవ్వక పోతే బుర్ర బద్దలవుతుంది!

(శిష్యులు డబ్బు ఇచ్చేస్తారు. 1వ దొంగ శెట్టిని చెవిపట్టుకు తీసికొని వస్తాడు)

2వ దొంగ:-ఏయ్ కోమటీ! నువ్వు కూడా తియ్యి నీదగ్గర డబ్బు.

(ఏడుస్తూ కోమటి ఒక డబ్బుసంచీ దొంగలచేతిలో పెట్టుతాడు)

1వ దొంగ:-బోణీబేరం బాగానే తగిలింది.

(సంచి ఎగరేస్తూ, మీసాలు దువ్వుకుంటూ దొంగలు వెళ్ళిపోతారు)

శెట్టి:-నేను ముందరే చెప్పేను కాదుటయ్యా. విన్నావూ? పైగా డబ్బు ఉన్నదనికూడా చెబుతా వెందుకు పోయే వాళ్ళను పోనివ్వక?

నిత్యా:-మరి అబద్ధం ఆడమంటావా? వాళ్ళు అంతమాట అంటూంటే వింటూ ఊరు

పోలిక



కోవడమే. అంగోస్త్రం గాళ్ళట మేము!

శెట్టి:-సత్య హరిశ్చంద్రుడంతటి వాడవు బయల్దేరేవు గాని పడుకో. ప్రొద్దుటే బయలు దేరి వెనక్కి వెళ్ళుదాం. (తనలో) ఈ పరమానందం శిష్యులతో కలిసిమాత్రం ఇంక ఏపనీ చెయ్యకూడదు. బుద్ధివచ్చింది.

(కోమటి లెంపలు వాయించుకూంటుంటే తెరపడుతుంది.)

# కవల పిల్లలు

★

మనుమడు:- తాతోయ్! రేపు నా పుట్టినరోజు.

తాత:- రేపు శ్రావణ శుద్ధ దశమి కాదూ? అన్నట్టు నా పుట్టినరోజూ అదే!

**మనుమడు:-అయితే తాతా!** మనమిద్దరం కవల పిల్లలమా?

రచన : మైనేని సత్యనారాయణ.



చి॥ కుముద

# జ్ఞాపకశక్తి

రాము:- గోపీ! నీకు జ్ఞాపకశక్తి వుందిరా. నీబ లోకి ఏసంగతి దూరినా మరిచిపోవు!

గోపీ:- అవును.

రాము:- అయితే మొ నాదగ్గర రెండు అణాలు కున్నావు జ్ఞాపకం వుందా?

గోపీ:- అది నా జేబులో దూరిందిరా. నా బుర్రలోకి ద వుంటే జ్ఞాపకమున్ను.

రచన : పెమ్మసాని వెంకట నరసింహ ప్రస తుమ్మల తల్పూరు.



చి॥ సరోజ



చి॥ కె. ఎస్. లలితాకుమారి

(పుట్టినరోజు 13-8-45)

## కడుపునొప్పి

తల్లి:- ఒరేయ్ వెధవా! బడిలోకి వెళ్ళక అలా తిరుగుతావేం?

కొడుకు:- నాకు కడుపునొప్పి.

తల్లి:- వెధవ! ఎక్కడ నొప్పో చూపించు!

కొడుకు:- ఇక్కడరాదు. బడిలో వస్తుంది.

చట్టి రామారావు (సీతానగరం)

★

●

## లెంపకాయ

టీచర్:-(కుర్రాణ్ణి పాఠం చదవనందుకు లెంపకాయ కొట్టి) చెప్పరా! ప్రస్తుతం దేనికి రేషనింగు లేదు?

కు:-మీరు కొట్టే లెంపకాయలకి రేషనింగు లేదుసార్.

వి. యస్. నారాయణ,
విజయనగరం.



చి॥ నామగిరి

## తిన్నగారా

మేష్టారు:-ఏమిరా! తిన్నగా
ఇలా వస్తావా లేదా!

కుర్రాడు:-దారిలో బెంచీలు
వున్నాయి, తిన్నగా ఎలా
వొచ్చేది మెష్టారూ!

టి. ఎస్. పి. నరసింహం,
గుడియాత్తం.



చి॥ శిరం శీతామహాలక్ష్మి

## గజము

మేష్టారు:- ఒరేయ్ శర్మా!
గజానికి ఎన్ని అడు
గులురా?

శర్మ:- నాలుగండి.

మేష్టారు:- నాలుగా! గజానికి
నాలుగడుగులా?


శర్మ:- అవునండి. ఏనుక్కి నాలు
గడుగులు కదండీ?

మోడేకుర్తి పార్వతి. పట్టాంబి
(మలబారు)




చి॥ మెతుకు సూర్యనారాయణ శెట్టి

# చెట్ల ఆట




ఊడలు మట్టికి
ఒప్పుగ మొలచును.



కొబ్బరిచెట్టుకు
కొమ్మలు లేవు.



నిమ్మచెట్టునకు
కొమ్మలు గలవు.



పోకచెట్టు కడు
పొడవుగ పెరుగును.



వంగ పొట్టిగా
వర్ధిలుచుండును.




కాకర తీగలు
ప్రాకుచునుండును.

రచన: డాక్టరు పోలాకి శ్రీనివాసరావు (బూరవెల్లి)
[ఆరోగ్యవాచకము (ఆటల) నుండి]

# మోటారు కారు - పడవ


అమ్మలూ, బాబులూ ఒక మోటారుకారు కొన్నారు. ఆ కారెక్కి షికారు వెళ్లారు. త్రోవలో కారు చెడిపోయింది. దానికి తెరచాప కట్టి పడవచేశారు. ఆ కారు-పడవ గాలి వీచగానే పరుగెత్తింది.



ఈ గమ్మత్తంతా నలుగురు స్నేహితులు దాగొని చూస్తున్నారు. ఏదీ ఎక్కడ దాగున్నారు? వెతకండి.


# మట్టితో బొమ్మలు

కుమ్మరివాడు జిగటమన్ను తెచ్చి కుండలుచేస్తాడు. ఆ మన్ను ముట్టుకుంటే మెత్తగా వుంటుంది. దానితో పిల్లలు బొమ్మలుకూడా చేయవచ్చును.




కోడి పుంజు; పెట్ట

మట్టితోనే కాకుండా సుద్ద ముక్కలు తెచ్చి, ఆ గుండలో కర్రసూనెను కలిపితే అదికూడా మెత్తగా తయారవుతుంది. మట్టిముద్దకంటే ఇది ఎంతో శుభ్రంగా వుంటుంది. ఈ సుద్ద ముద్దతో మనం బొమ్మలు తయారుచేయవచ్చును. చేతితో ఇలాగ బొమ్మలు తయారుచేయడం ఒలే గమ్మత్తుగా వుంటుంది.



మొసలి




పిల్లలు పడవ నడపడం

పూర్వం, మన దేశంలోనూ, ఈజిప్టు అనే దేశంలోనూ పిల్లలు మట్టితోనే బొమ్మలు చేసి ఆడుకునేవారు.

# బొమ్మల పద్యం

నీటిలోన మొసలి

నిగిడి ఏనుగు బట్టి






బయట కుక్క చేత

భంగపడును

స్థానబలిమిగాని, తనబలిమికాదయా

విశ్వదాభిరామ - వినురవేమ!

సంపాదన: పిండి మాధవరావు (వాల్తేర్)





రచన: రాణి

రంగుల హంగుతో పుడతాడు
రంగుల పొంగుతో గిడతాడు
మట్టమధ్యాహ్నం - పటపటప్రాయం
చిటచిట మంటలు - చెరిగేస్తాడు.

రేగడి భూమిలో లేస్తాడు
వేగం వేగం వెళ్తాడు
మాపటి వేళకు మళ్తాడు
వంతెన క్రిందికి వాల్తాడు.

వేసవికాలం వెరపిస్తాడు
శీతాకాలం బావుంటాడు
వానాకాలం వచ్చేసరికీ
దినాలకొద్దీ కనబడడూ!






—సు గు ణ (కర్నూలు)

చందమామేదీ చందమామేదీ ?
అదో అదో ఆ కొండమీదా !

తెల్లని చల్లని చందమామా
మెల్ల మెల్లగా పోవోయీ !

♦ ♦ ♦

ఆడ్తాడమ్మా చుక్కలతోటీ
ఆడ్తాడమ్మా మబ్బులతో
నీతో నాతో అందరితోనూ
పాతా కొత్తా లేదమ్మా.

అమాస నుంచీ అదేమొగానీ
క్రమంగ పెరిగీ పోతాడు
పున్నమనాటికి పూర్తిగ పెరిగే
దినాము మళ్లీ దిగుతాడూ.

చక్కనివాడూ చందమామా
చక్కని వెన్నెల కాస్తాడూ
సూర్యుడు లేని సమయం చూచీ
చుక్కల వెంటా పడ్తాడు.




# కాని....



తాత :—"ఎవరిపిల్లవే నీవు ?...నన్ను పెళ్లాడుతావుటే ?..."

(డు) :—"తాతా ! నిన్ను పెళ్లిచేచుకుంటే చక్కా నీమీద గుల్లంలాగ ఎత్తుకొని తిప్పుదువు ; కాని... నేను ఆడపిల్లను కాను తాతా !"

మీ పిల్లల కొరకు కొంత నిలవ చేయాలి



# How big is your family ?

**YOU OWE IT TO PROVIDE FOR THEM. YOU DO IT BEST WHEN YOU CAN AFFORD TO DO SO AND MOST ECONOMICALLY TOO. IT IS A PRIMARY DUTY IN THE MODERN WORLD.**

The Indian Mutual Life Association Ltd have evolved various plans to suit individual needs and are ever ready to help you with details of Life Insurance plans on hearing from you.

**INDIAN MUTUAL**

**LIFE ASSOCIATION LIMITED**

**10, MOUNT ROAD . . . . . MADRAS**

IMLA-187

ఇండియన్ మ్యూచుయల్ లైఫ్ అసోసియేషన్, లిమిటెడ్.

10. మౌంటురోడ్డు; మదరాసు.

# బిడ్డల లివరు అండు స్ప్లీను వ్యాధులకు

## పాత్రుడుగారి బాలసంజీవిని

డాక్టరు పిళ్లా పాపయ్యపాత్రుడుగారి "బాలసంజీవిని" నిజముగ అమోఘమైనది. బిడ్డలకు సంభవించు లివరు అండు స్ప్లీను వ్యాధులలో ప్రథమ దశయందుగాని, కాంప్లికేటెడ్ స్థితియందుగాని తప్పకుండ గుణమిచ్చును. నా వైద్యవృత్తియందును నా స్నేహితులలోను. బంధుకోటిలోను అనేకులు ఉపయోగించుటవల్లను "బాలసంజీవిని" యొక్క గుణాతిశయములు పరీక్షించుట కవకాశమేర్పడినది. బజారులోగల యితర లివరు ఔషధములుగూడ యిదివరలో వాడిచూచితినిగాని "బాలసంజీవిని" వాడిన పిమ్మట పైవాటినెల్ల విసర్జించి దీనినే హెచ్చుగ వాడుచున్నాను. అమోఘముగ నిట్టి మహదౌషధమును ప్రజోపయోగమునకు వినియోగించుచున్నందుకు పిళ్ళావారి వంశము స్తుతిపాత్రమైనది.

డాక్టర్ ఎన్. రామనాథన్‌గారు, L.M.P.

కావేరిపాకం.

వివరములకు:

### డాక్టరు పిళ్లా పాపయ్యా పాత్రుడు & బ్రదర్సు

నెం. 11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మద్రాసు 4.

| కుంభకోణం బ్రాంచి: | తిరుచినాపల్లి బ్రాంచి: |
|---|---|
| నెం 7, సారంగపాణి కోవిల్, తూర్పువీధి. | నెం. 17, పుగళై పిళ్లై వీధి, తెప్పకొలం. |




రచన: యల్. కోటీశ్వరరావు

బాల బాలికల - భావాలు చిత్రించె
బాల ఒక్కటేనోయ్ - ఆంధ్ర - బాల ఒక్కటేనోయ్.

చిత్ర చిత్రపు - చిత్రాల చిత్రించి
చిరుతపాపలకు - చిరునగవు పుట్టించె
బాల ఒక్కటేనోయ్ - ఆంధ్ర - బాల ఒక్కటేనోయ్.

ముద్దుపాటలతో - మంచి పాటలతో
చిట్టిగాథలను - సృష్టించు పిల్లలకు
బాల ఒక్కటేనోయ్ - ఆంధ్ర - బాల ఒక్కటేనోయ్.

సులభశైలిలోన - చదువునేర్పగ కృషి
చేస్తు పిల్లలకొక - బాట చూపించేది
బాల ఒక్కటేనోయ్ - ఆంధ్ర - బాల ఒక్కటేనోయ్.

ఆంధ్ర బాలురకంత - ఆశజ్యోతిగవెలిగి
ఆంధ్రుల మన్ననల - పొందుచుండెడిది
బాల ఒక్కటేనోయ్ - ఆంధ్ర - బాల ఒక్కటేనోయ్.

# యుక్తిగలవారికి –
# ఆపద అంటదు

రచన: 'నానా' (శ్రీకాకుళం)

పూర్వం కాశీ పోవాలంటే అరణ్యాల మధ్యనుండి కాలి నడకను వెడుతూండేవారు. ఆ రోజుల్లో ఆరుగురు బ్రాహ్మలు కలసి ఒక అరణ్యమార్గంలో వెడుతూన్నారు, కాశీవిశ్వనాథుణ్ణి సేవించుకొందామని. హటాత్తుగా ఆరుగురు దోపిడిదొంగలు వాళ్ల మీదపడి మూటాముల్లే డబ్బూ దస్కమూ దోచుకుంటున్నారు. బ్రాహ్మలు మొత్తోమంటూన్నారు. ఆ గడబిడ, మనుషుల అలికిడి విని ఒక పేద్దపులి వాళ్లందరి మీదా పిడుగులాగ వచ్చిపడింది!

ఎలాగయినా ప్రాణాలు దక్కించుకోవాలని బ్రాహ్మణులు పులిని ఎంతో బ్రతిమాలుకొంటూ యిట్లాగ అన్నారు:—

"ఓ పులిరాజా! మా 12 గురినీ తినివెయ్యడం నీకు న్యాయం కాదు, 6 గురిని తిని 6 గురిని విడిచిపెట్టు, నీకు ధర్మ ముంటుంది."

పులి ఒప్పుకొంది.

బ్రాహ్మలు ఆలోచించారు ఒక ఉపాయం; 6 గురూ దొంగలే పులినోటబడాలి, బ్రాహ్మలు తాము 6 గురూ బ్రతికి బయట బడాలి చల్లగా. దానికొక గొప్ప యుక్తి పన్నుకున్నారు. పులితో ఇట్లా చెప్పారు, "ఓ పులిరాజా! దొంగలూ మేమూ అంతా 12 గురము వరుసగా నిలబడతాము, నీవు మొదటినించి 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11 అని వరుసగా లెక్కించి 12 వ వాడిని వెంటనే మ్రింగివెయ్యి. వాడిని మ్రింగివేసి ఆ తరువాత వాడి నుండి వరుసగా లెక్కించి 12 వ వాణ్ణి మ్రింగివెయ్యి. అలాగే

లెక్కించుతూ ప్రతి పన్నెండవ వాడిని 6 సార్లు 6 గురినీ తిని వేసి 6 గురిని మిగుల్చి. లెక్కించడంలో చివరకు చాలనప్పుడు, మొదటకువచ్చి 12 కి లెక్క సరిపెట్టుకొని తినివేస్తూండాలి."

ఆ ఏర్పాటుకి పులి ఒప్పుకొంది. దొంగలకు ఆ ఏర్పాటు లోని కిటుకు తెలియక సరేనని ఒప్పుకొని వరసలో నిలుచున్నారు బ్రాహ్మణులతో కలిసి మెలిసి. బ్రాహ్మలు తమ బుద్ధి చాతుర్యంతో యుక్తిగా నిలుచున్నారు.

పులి ఏర్పాటు ప్రకారం 6 గురుని తినివేసింది. ఆ ఆరు గురూ దొంగలే—పులికడుపులో జీర్ణమయి పోయారు. 6 గురు బ్రాహ్మలూ బ్రతికిపోయి "జయ్! కాశీవిశ్వనాధ్ !" అంటూ చల్లగా కాశికి దారితీసి చేరుకొని విశ్వేశ్వరుణ్ణి సేవించుకొన్నారు.

అయితే ఆ బ్రాహ్మలు ఎలాగ ఏయేచోట్ల వరుసలో నిలుచున్నారో, దొంగలెట్లా నిలుచున్నారో ఆలోచించి ఆ వరుస చెప్పండి? ఎందరు దొంగల తరవాత, ఎందరెందరు బ్రాహ్మలు నిలుచున్నారో లెక్కవేసివుంచి, ముందు రాబోయే పేజీల్లోని వాళ్ళ వరుసచూపే బొమ్మవుంది; దానితో సరిచూసుకోండి.


**The Hindu Matrimonial Bureau, BEZWADA.**

వివాహము నిమిత్తము వధూవరులను కోరువారు మా హిందూ వివాహ బ్యూరో [రిజిష్టర్డు నెం. 171] వారితో సంప్రదించిన మంచి సంబంధములు త్వరలో అనుకూలము కాగలవు.

☞ కడు బీద కుటుంబీకుల పిల్లలకు మాత్రమే మా స్వంత ఖర్చులతో వివాహము చేయబడును.

ఆఫీసు:
రాజారాం ఫ్యాక్టరీ మేడమీద.
బెజవాడ.

ఇట్లు, ప్రొప్రయిటరు.
టి. జ్వాలా నరసింహ్వాం,

# మనలను శుభ్రముగా ఉంచుకొనుట



అమ్మకు సుల్తీమీద టిమూ
మీద ఇష్టత ఏర్పడిన
విధము. నేను శుభ్రము
గాను టీకుగాను కనబడిన
విధము ఇది.

కాని.

ఏలాగో మేము ఒంట
రిగా యున్న క్షణమందు
దుమ్ముతోను. మురికితోను
ఎల్లప్పుడు కప్పబడియుం
డుము. తిరిగి నీళ్ల పోసుకోవటమంటే మేము
అసహ్యపడుతూ ఉండేవాళ్లము.

**అంతట**

అమ్మ హమామ్ సబ్బును కొన్నది. ఇప్పుడు
దుమ్ములో తిరిగినతరువాత నీళ్ల పోసుకోవటమంటే
మాకు నిజంగా
ఆనందం.
హమామ్ సబ్బు
పెద్దబిళ్ల పుష్క-
లంగా సువాసన
గల నురుగును
ఇస్తుంది.
మొన్న ఒక
రోజున చెప్పకుండానే. సుల్తీ వెళ్లి ముఖం కడుక్కుంది
టిమూ. నేను. అదే మొదలుపెట్టాము.





## భారతదేశజనులు మక్కువతోవాడే సబ్బు

దితాతా ఆయిల్ మిల్స్
కం. లి. వారిచే
తయారు చేయబడినది.





# నీ ముక్కు

రచన: బి. సూర్య సీతారామచంద్రరావు
నాల్గవ ఫారము, ఖమ్మంమెట్టు (నైజాం)

పురంపోతావు
ఏమిపురం?
సిరిపురం?
ఏమిసిరి?
కాకిసిరి
ఏమికాకి?
మాలకాకి
ఏమిమాల?
పూలమాల
ఏమిపూలు?
తెలుపుపూలు
ఏమితెలుపు?
బట్టతెలుపు
ఏమిబట్ట?
పట్టుబట్ట
ఏమిపట్టు?
నారపట్టు
ఏమినార?

గోగునార
ఏమిగోగు?
పచ్చగోగు
ఏమిపసుపు?
వంటపసుపు
ఏమివంట?
పిండివంట
ఏమిపిండి?
నూగుపిండి
ఏమినూగు?
పెద్దనూగు
ఏమిపెద్ద?
బడిపెద్ద
ఏమిబడి?
వీధిబడి
ఏమివీధి?
రాజవీధి
ఏమిరాజు?

కొక్కురాజు
ఏమికొక్కు?
పందికొక్కు
ఏమిపంది?
అడవిపంది
ఏమిఅడవి?
చెట్టడవి
ఏమిచెట్టు?
మల్లెచెట్టు
ఏమిమల్లె?
కాడమల్లె
ఏమికాడ?
గరిటికాడ
ఏమిగరిటి?
ఉక్కుగరిటి
ఏమిఉక్కు
నీముక్కు!
ఆఁ! నీముక్కే!!



# వజ్రము

(రూపకము)

వజ్రం: ఎవరు నువ్వు? ఎందుకు నా కాంతి కిలా అడ్డువస్తావు?

బొగ్గు: అన్ని లోకాలూ మహ నువ్వే వెలిగిస్తున్నట్టు ఎందుకలా మిడిసిపడతావు? నువ్వెవరు?

వజ్రం: నా కాంతి చూసినా కూడా తెలియటం లేదా నీకు? నేను వజ్రాన్ని. రాజాధి రాజు శిరము మీది స్వర్ణ కిరీటమందు నా కాంతు లెప్పుడూ చూడలేదూ? ఇంత తెలియనట్టు మాటాడుతావు నువ్వెవరు?

బొగ్గు: నేనా? ఇంత సేపూ చూసి ఏం తెలుసుకున్నావు? ఈ కారు నలుపుని బట్టి అయినా తెలియలేదూ నేను బొగ్గునని! అగ్నిహోత్రుడికి నేనంటే ఎంత ఉత్సా

స్నేహితుడు, అగ్ని, రాజాధి రాజు ఇంట్లోనైన సరే - మొహమైనా చూపించడు! తెలిసిందా? నేను బొగ్గుని.

వజ్రం: బొగ్గువా? బొగ్గువైతే, నీ కింత మిడిసిపాటెందుకు? పెద్దలతో వ్యవహరించేటప్పుడు అల్పులు తమ తాహతెంతో యెదటివారి తాహతెంతో తెలుసుకు మరీ మాటాడాలి. నేను వజ్రాన్నని చెప్పేక కూడా ఎందుకు నిన్ను గురించి అంతగా చెప్పుకుంటావు? అహంభావం అంటే నా కసహ్యం. నేనింతగా వెలుగుతుంటే చూసైనా "ఉద్ధతులముందు పేదలకు ఉండతరమె" అని తెలుసుకుని చల్లగా తప్పుకోవాలి. లేదా కాస్తవినయమూ విధేయతా కలిగి నడుచుకోవాలి!

బొగ్గు: రాజాధి రాజు కిరీటం ఎక్కినంతమాత్రాన నువ్వు మహా గొప్ప అనుకుం

మున్నవా? నా గొప్ప నీకుంది నా గొప్ప నాకుంది. ఆ రాజాధిరాజుకే నేను లేక పోతే పొయ్యిమీదకు కుండ యెక్కదని తెలుసుకో.

వజ్రం : చీకటిలా నల్లగా వాలకమూ నువ్వూ. ఇంత కండకావరంతో మాట్లాడడము ఏమీ బాగులేదు. గట్టిగా ఒక గుద్దు గుద్దితే నుగ్గయి పోతావు. నా మహాబలం ఎరగవూ? "వ్రజం వజ్రేన భిద్యతే" అన్నారు.

బొగ్గు : ఆఁ, నిన్ను నీవే చితక్కొట్టుకో గలగడం కూడా ఒక మహాబలమే అన్న మాట. నూతిలో కప్పతానున్న నుయ్యే ప్రపంచం అంతా అనుకుంటుందిట. నిజానికి ఆ మాటకొస్తే, లోకంలో నా కున్న ఉపయోగం నీకేంవుంది చెప్పు.

వజ్రం : ఉపయోగంట ఉపయోగం! ఎందుకొచ్చిందదీ విలవలేని ఉపయోగం? నా




రచన : జేజిమామయ్య

కున్న విలవ, ఈ ప్రపంచంలో మరెవరికుంది చెప్పు? లక్షలకొద్దీ రూపాయలు పోసిన వాళ్ళ పైనిగాని నేను దయ చూపించనే చూపించను! నువ్వో? ఎక్కడ చూసినా నువ్వే. ఏ చెత్తపోగులో చూసినా నువ్వే. నల్లగా, మకిలిగా, అనాకారిగా..

బొగ్గు : అనుకో, అనుకో, నీ యిష్టంవొచ్చినట్టు యెన్నను కుంటావో అనుకో? నాకేమీ దురభిమానం లేదులే నీకులాగ. మొదట చెప్పనే చెప్పాను, నే నెక్కడుంటే యేం? నన్ను వుపయోగించని మానవుడంటూ లేడు. ఈ లోకంలో మానవకోటికి, ఎంతమందికి వుపయోగపడితే అంత గొప్పగాని, ఏ కొద్ది

పాటి సంపన్నుల యిళ్లల్లోనో భోషాణాల్లో మూతపడి, పండగకీ, పబ్బానికీ, ఉత్సవానికీ, వేడుకకీ బయటికొచ్చి వాళ్ళ ఒంటిపైని అల్లాడగానే మహా గొప్ప అని విఱ్ఱవీగుచున్నావు.

వజ్రం: ఛీఛీ. తాహతూ, విలువా లేని వాళ్ళతో మాట్లాడడమే నా తప్పు. నేను ఎన్ని సామ్రాజ్యాలు చూశాను! ఎందరు రారాజులనీ, చక్రవర్తుల్నీ, సార్వభౌములనీ చూసి, వాళ్ళ ప్రేమా, ఆదరమూ పొందానో, నాకు నీతో వాదేమిటి?

బొగ్గు: అలా వెనక్కి తిరిగి పోకు. నిలు, నిలు. విలువ విలువ అన్నావు. సామ్రాజ్యాలెన్నో చూశానన్నావు. నీ విలువా, నీ వుపయోగమూ, ఆ సామ్రాజ్యాలతో, ఆ డాంబికులైన రారాజుల్తో, కాలగర్భంలో కలిసిపోయింది. ఆనాడూ, యీనాడూ, యేనాడూ కూడా, సకల మానవులకూ వుపయోగ పడుతున్నాను కదా నేను. ఈ యుగం యుద్ధాల యుగం. ఈ యుద్ధాలయుగంలో మానవులకి నా అవసరమూ, విలువా ఎంత ఎక్కువ అయిందో నీకు తెలుసా.

వజ్రం: ఆఁ తెలుసు. తెలుసు. కొన్ని వూళ్లల్లో నువ్వు కరువైపోవడం మూలాన్ని పొయ్యిమీదికి నీళ్లుకూడా యెక్కడం లేదట.

బొగ్గు: చాలు చాల్లే. ప్రపంచమంతా నేను యెప్పుడూ ప్రతీచోటా వుంటూనే వున్నాను. నన్ను వెతుక్కుని సరిగ్గా నా వుపయోగాన్ని ప్రపంచంలో అన్ని చోట్లా పంచుకోవాల్సిన బాధ్యత మానవులది. నీ వుపయోగమే లేదిప్పుడు. నిన్ను తలవనైనా తలవరెవ్వరూను. నేను ఈరూపంలోనే కాకుండా

అనేక రూపాల్లో మానవులకి వుపయోగ పడుతుంటాను. నన్ను తారుగా తయారుచేసి రోడ్లకు పూసి, అందంగా తీర్చుకుంటారు మానవులు. నా మూలాన్నే, ధూమ శకటాలు, మోటారులు కదులుతున్నాయి. నేను వాళ్ళకి పెట్రోలు కూడా యిస్తుంటాను. మధురమైన పంచదారకూడా యిస్తున్నాను మానవులకి. నీ కాంతేమో మహారాణుల సౌందర్యాన్ని ద్విగుణీకరించిందని నువ్వు గర్విస్తున్నావేమో! చిత్ర చిత్రమైన రంగుల్ని నావల్ల తయారుచేసుకుని, మానవులు మంచి మంచి బొమ్మలు చిత్రించి ప్రపంచాన్ని మరింత సౌందర్యవంతంగా చేస్తున్నారు. నేను మానవుల కింత వుపయోగంగా వున్నానా? ఇంక నీ వుపయోగ మేమిటి? జీవితంలో? ఆశాభంగాలో, పరాభవాలో అయినవాళ్ళకి, ఆత్మహత్యచేసుకోడానికి వుపయోగ పడతావు. నిలువెల్లా విషమే నువ్వు. మనుష్యుల ప్రాణాలు తీసీ కాఠిన్యం...

వజ్రం: చాలు, చాలు. కట్టిపెట్టు నీ వుపన్యాసం. చితకపొడిచి నుగ్గుచేస్తాను నిన్ను కాచుకో.

(వజ్రమూ, బొగ్గూ ఇలా పోట్లాడుకుంటూవుంటే, ఒక సన్యాసి ఆ దోవను పోతూ)


సన్యా: ఆఁ, ఆఁ, ఆగండి. ఏఁవిటి? ఎవరది. వజ్రమూ బొగ్గూనా? మీ కిద్దరికీ కలహావేమిటి? మీ రిద్దరూ ఏకోదరులు? ఏకోదరులేవిటి? ఇద్దరూ ఒక్కటే మూలద్రవ్యము?

వజ్రం: ఏమిటి స్వామీ సెలవిస్తున్నారు? ఇద్దర మూ ఒక్కటేనా?

సన్యాసి: ఆఁ వొక్కటే ఇద్దరూ బొగ్గే. వజ్రము

బొగ్గు యొక్క రూపాంతరం. వజ్రము తన అమేయ ప్రకాశంవల్లా, దృఢమైన సాంద్ర గంభీరతవల్లా, భగవంతుడివలె ప్రపంచమంతటా జాగ్రత్తగా పూజింపబడుతూ వుంటుంది. బొగ్గు మెత్తదనంవల్లా, ఏ రూపంపడితే ఆ రూపం ఎత్తే సామర్థ్యంవల్లా, మానవుల కందరికీ నిరంతరోపయుక్తం అవుతోంది. అంచేత మీ రిద్దరూ కలహించుకోక లోక కల్యాణానికి తోడుపడండి.

## ఈయన ఎవరు?



పిలకా వారి ఎలుకయ్యగారని అంటారా?

ఎలుకా వారి పిలకయ్యగారని అంటారా??

# ★ ఎలక్ట్రిక్ షాక్! ★

ఆవేళ నేనూ మా అన్నా ఊరు అవతలకి షికారుకు వెళ్లాం. అక్కడ పొలాలు, నాటుదార్లు వున్నాయి. ఎలక్ట్రిక్ స్థంబాలు కూడావున్నాయి. ఆ స్థంబాలమీద తీగెలు వున్నాయి. ఆ తీగెల్లోంచే ఎలక్ట్రిక్ కరెంటు వెళ్తుందట.

మాఅన్న అది చూపించి, నాకో సంగతి చెప్పాడు. అది వింటే నాకు ఏడుపు వచ్చింది. అది ఏమిటంటే:—


"ఒకనాడు ముగ్గురు గొల్ల పిల్లలు ఆడుకుంటూ అందులో ఇద్దరు పిల్లలు పందాలు వేసుకున్నారు. ఎవరు గబగబ ఆ ఎలక్ట్రిక్ స్థంబంఎక్కి ఆ తీగల్ని ముందు ముట్టుకుంటారో వాళ్లు గెలిచినట్టు."

"మూడో కుర్రాడు బూరా వూదగానే, ఈ ఇద్దరు పిల్లలు గబగబ ఎలక్ట్రిక్ స్థంబం ఎక్కారు. ఒక్కసారి "అమ్మా!" అని కేక వినిపించింది. అంతే! ఆ ఎలక్ట్రిక్ తీగ ముట్టుకోగానే "షాక్" వచ్చి ఆ కుర్రాళ్లు చచ్చిపోయారు. ఆ తీగకు వ్రేళ్లాడుతూ ఒక కుర్రాడు ఉండిపోయాడు.

వాళ్లనితీయడం ఎలాగ? వాళ్లని ముట్టుకుంటే, ముట్టుకున్నవాళ్లకి కూడా షాక్ వచ్చి చచ్చిపోతారట! అందుకని, రబ్బరుచేతులను తొడుగుకొని వాళ్లని క్రిందకు దింపారట.

చూచారా! ఎలక్ట్రిక్ స్థంభాలు ఎక్కితే ఎంత ప్రమాదమో!

రచన: ఇందుబాల (పిఠాపురం)




# నీ తెలివి ఎంత?

[ఈ ప్రశ్నలకు జవాబులు ఒక కాగితంమీద రాసివుంచుకోండి. మాకు పంపవద్దు. ఒచ్చేసంచికలో జవాబులు మేమే ప్రచురిస్తాం.]

పిల్లలూ!


1. పెద్ద సూర్యునికంటె చిన్న నక్షత్రము పెద్ద. ఏల?
2. మంచుముక్క నీటిమీద తేలుతుంది. ఏల?
3. ఉప్పు నీటిలోవేస్తే ఏమౌతుంది?
4. సముద్రపు నీళ్లు మరిగిస్తే గిన్నె అడుగున ఏమిటి కనబడుతుంది?
5. నీటిలో ఇసకపోస్తే ఏమౌతుంది?
6. చిన్ని కిష్టమ్మకి చేతిలో వెన్నముద్ద. మీకు?
7. పొద్దున్న కాఫీతాగుతారా, బువ్వతింటారా?
8. బువ్వ చల్లారిపోతే ఇష్టమేనా? ఏల?
9. వొళ్లు కడుక్కునేనా బువ్వతినడం? కడుక్కోకపోతే?
10. సాయంత్రం బడివిడిచిపెట్టింతరువాత ఏంచేస్తున్నారు? ఏల?

చాగంటి వీరభద్రరావు,
విజయనగరం.



# వింత జంతువు కథ

అనగా అనగా ఒక ''జూ'' లో—జూ అంటే మీకు తెలుసునుగా—రకరకాల జంతువుల్ని తెప్పించి, అందరూ చూడడానికని వుంచే ఇంటికి ''జూ'' అంటారు—ఆ 'జూ' లో ఆరు జంతువులు స్నేహంగా వుండేవి. అలా వుంటూ వుండగా యుద్ధం వచ్చింది. యుద్ధంలో ఎవరో పాపం ఆ జంతువుల్ని చంపేశారు. అయినా, ఆ ఆరుగురు స్నేహితులూ, ఒక్కొక్క ముక్కా కలిసి ఇంకో విచిత్రపు జంతువుగామారి, పారిపోయారు. ఆ జంతువులు ఏవో మీరు యీ బొమ్మనుచూసి తెలుసుకోగలరా?



బొమ్మ: సత్తిరాజు లక్ష్మీనారాయణ (ఐదో ఫారం) మద్రాసు.

# చీమల తెలివి



చూడ్డానికి చిన్నవయినప్పటికీ చీమలు తెలివితేటల్లో చాలా పెద్దవే. చీమలకి అందకుండా వుండాలని మనం తినుబండారాల్ని, తీపివస్తువుల్ని ఎంత జాగ్రత్తగావుంచినా అవి ఎలాగోలాగ అక్కడికి చేరుకుంటాయి.

ఆహారం సంపాదించుకోవడానికి చీమలు ఎంత శ్రమయినా పడ్తాయనడానికి చక్కని ఉదాహరణం ఈ కథ:

ఒకాయన తీపివస్తువుల్ని చీమలకు అందకుండా వారం రోజులవరకు వుంచగలనని తన స్నేహితుడుతో పందెం వేశాడు.

తన పంతం నెగ్గించుకునేందికి ఎంతో కష్టపడి ఒక గిన్నెలో సగానికి నీళ్లుపోసి, దాని మధ్య నొకబల్లముక్క స్తంభముగా చేసి నిలబెట్టి ఆ స్తంభముమీద రెండు పిప్పరమెంట్లు, ఒక చాకలేట్ ముక్క వుంచాడు. గది తలుపు మూశేసాడు.

వారంరోజులయినాక స్నేహితుడితోకూడా వెళ్లిచూస్తే చీమలు బారులు తీర్చి ప్రాకుతున్నాయి. ప్రతీ చీమనోట్లూను పిప్పరమెంటుముక్కో చాకలెట్ ముక్కో వుంది. చూడగానే ఆ పంతగాడి ముఖం తెల్లబోయింది. అప్పుడా స్నేహితుడు చీమల విజ్ఞానం అంతా వివరంగా బోధపర్చాడు.

చీమలు మొదట గిన్నెకి చుట్టూరావున్న జిగురు శరీరాలకి పూసుకొన్నాయి. (ఈ జిగురు పందెం నెగ్గేందుకని గిన్నెచుట్టూ రాసినదే), తరవాత చిన్నచిన్న గడ్డిపోచవలతో ఒకదానిశరీరము

రచన : "రాజు" (బరంపురం)

యింకొకటి అంటించుకొని గిన్నె అంచునుంచి కఱ్ఱస్తంబం చివరకు ఎత్తుగా వంతెన తయారు చేసుకున్నాయి. అలాగ ఆరువంతెనలు చేసుకొని ఆహారం దొంగలిస్తున్నాయి.

ఇంతే కాకుండా చీమలకి యింకా గొప్పగొప్ప ఆలోచనలున్నాయి. అవి మరీ అవసరమని తోచినప్పుడు ఆ ఆలోచనలుకూడా ఆచరణలోపెడ్తాయి.

తలకిందుగా నడవడం చీమలకి అలవాటులేని పని. అయినా అవసరమనిపించినప్పుడు ఆ ప్రమాదానికికూడా వెనకతీయవు. అలాగే చేసాయి కూడా చీమలు పిప్పరమెంట్లు చాక్లెట్ ఎత్తుకెళ్ళడానికి. గదిలో పైన దూలంమీద ప్రాకుతూ ఈ దిగువన కఱ్ఱస్తంబం మీదకి బాంబులాగ పడ్తున్నాయి గురి తప్పిపోకుండా.

ఇదంతా విన్నాక చీమలకి అందకుండా తీపివస్తువులు దాచడం అసాధ్యమనపించకతప్పదు. ఏమంటారు ?


# జాబ్కో వస్తువులు

## అన్నీ స్వదేశీవే.

మీకు కావలసినవి — సబ్బులు, నూనెలు, పౌడర్లు మొదలైనవన్నీ జాబ్కోవారే తయారుచేస్తున్నారు. మీరు స్వదేశీవస్తువులనే వాడవలెనని వేరే చెప్పాలా ? జాబ్కో మార్కుగల వస్తువులే, అన్నిటికంటే ప్రసిద్ధమైనవి. స్వదేశీనే కొనుడు. జాబ్కోనే కొనుడు.

★

మేము తయారుచేయు వస్తువులు :

హేర్ గ్రోయర్, స్నో, లిక్విడ్ బ్రిలెంటైన్, బ్రిలెంటైన్, సుగంధపు ఆముదం, సుగంధపు కొబ్బరి నూనె, లైంగ్లిస్, హెర్బాం, శాండల్ ఉడ్ సబ్బులు మొదలైనవి.

★

జయభారతం కంపెనీ

మదరాసు - బెంగుళూరు - ఎర్ణాకులం.

# నేషనల్ ఇండియన్ లైఫ్

## ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

పిల్లల బాగుకోరు ప్రతి తల్లియూ, తండ్రియూ

తమ జీవితములను

## భీమా చేయవలెను.

నవీన పద్ధతులు! తేలిక రేట్లు!

వివరములకు:

## శ్రీ టి. వి. రాఘవయ్య,

*General Superintendent of Branches & Agencies,*

**National Indian Life Insurance Co, Ltd.,**

334, Thambu Chetty Street, G. T., Madras.

---

**BITACAFFIN**

## బిటాకాఫిన్




అన్ని నొప్పులకు, జ్వరములకు

రామబాణము

3 బిళ్లల పొట్లము ఖరీదు 1 అణా.

అన్ని మందుల దుకాణములలో
విక్రయించబడును.

వాడేవిధానము పొట్లములో యుండును.

B. T. M. Co., Post Box 2092, Bombay 2.



# అక్కతో 5 నిమిషాలు

చిట్టి చెల్లాయిలూ, తమ్ముళ్లూ!

"బాల" పుట్టి సరిగా ఒక ఏడాదయింది. ఈ ఒక సంవత్సరంలోనూ ఎన్నో వేల బాలలతోను, పెద్దలతోను స్నేహం చేసింది. ఎన్నో బాల సంఘాలు ఏర్పరచింది. చాల సంతోషము.

"బాల" పుట్టినరోజు పండగ నాడు, తన సంతోషం తెలియ జేస్తూ 'బాల' చందాదారులలో లాటరీ వేసింది. ఈదిగువ పదిమందికీ ఒక్కొక్క రూపాయ చొప్పున బహుమానాలు వచ్చాయి.

ఇలాగే ప్రతీనెలా 'బాల' చందాదారులలో లాటరీ వేసి "బాల బహుమానాలు" ఇక ముందు "బాల" ఇస్తుందట. బాగుందికదూ?

'బాల'కు బాలనేస్తాలకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యములు ఇమ్మని ప్రార్థిస్తున్నాను.

"అక్క"

## బాల బహుమానాలు

చందా నెం॥

(1) 536—C. సుబ్రహ్మణ్యం సెట్టి, (నెల్లూరు).

(2) 271—R. సుబ్బరామ రెడ్డి, (నెల్లూరు).

(3) 110—Headmaster, బోర్డు హైస్కూలు, (కొత్తపేట).

(4) 771—E. అమరేందర్ రెడ్డి, (ఆత్మకూరు).

(5) 819—Y. రాజేశ్వరి, (నాగపూర్).

(6) 804—B. V. లక్ష్మి, (బొంబాయి).

(7) 382—పద్మావతి సుబ్రహ్మణ్యం, (మద్రాసు).

(8) 849—K. గోపాల పిళ్లై, (మిట్టూరు).

(9) 412—M. కృష్ణమోహన్ రావు, (మదరాసు).

(10) 275—భార్గవరపు వీర వెంకట సత్యనారాయణ, (కాకినాడ).

# బాలసంఘాలు

## ఉప్పుగుందూరు బాలసంఘం



బుర్రకథ దళం.

"అల్లరి సూర్యం" అనే పిల్లలకు సంబంధించిన నాటకం, 'తిరుగుబాటు' అనే రాజకీయ సంబంధమైన నాటకం బుర్రకథ రూపంగా, ఆటపాటలద్వారా వీళ్లు బలేబాగా చెప్తారు. సుమారు 2 లక్షల ఆంధ్రప్రజల్లో వీరు ఈ కథలను చెప్పి మెప్పుపొందారు. జూన్ 29, 30 తేదీలలో ఈసంఘం పోటీవార్షికోత్సవం ఆటల పోటీలూ, ఊరేగింపు, బహిరంగ సభ, నాటికలతో శ్రీ. వి. మధుసూధన రావుగారి అధ్యక్షతను బాగా జరిగింది.


### ప్రొద్దుటూరు బాల సంఘం :

ఈ సంఘం లైబ్రరీలో 239 పుస్తకములున్నవి. బాల బాలికలు అవి చదువుచున్నారు. ఆట పోటీలు జరుగుచున్నవి. ఇటీవల నూతన సంవత్సర ఎన్నికలు జరిగినవి. శ్రీ. బి. కోటిరెడ్డి; బి. చిన్నప రెడ్డి; క. దమయంతి మొదలగువారు కార్యవర్గంలో వున్నారు.

### ఆంధ్ర విద్యార్థి సంఘము, ఘనపురం (నైజాం) :

1945 ఆగస్టులో యీ సంఘం ఏర్పాటయి ప్రతి సోమవారం సమావేశమవుతోంది. చర్చలు, పోటీలూ, సభలూ జరిపింది. గత ఏప్రిల్ నెలలో గ్రంథాలయం స్థాపించబడింది. జూలై 1 వ తేదీని నూతన వత్సర ఎన్నికలు జరిగాయి.

[ఇతర సంఘాలగురించి ఒచ్చే సంచికలో]




తమ్ముడు 'ధనంజయ'

అక్కా,

నువ్వు పుట్టినరోజు అని అమ్మ చెప్పింది. అప్పట్నుంచీ నీకు ఏదైనా బహుమానం యివ్వాలని ఎంతో అనుకున్నాను. ఇన్నాళ్లూ నాకు ఎన్నిమాటలు పాటలు, ఆటలూ నేర్పావుమరి! ఎంత మంచి, తియ్యని అక్కయ్యవు నువ్వు!


బడిలో మేష్టారు అంటే భయంగా ఉంటుంది. అమ్మకి తీరుబడి ఉండదు. నాన్న కేక లేస్తాడు. అన్నయ్య నామీద చాడీలు చెపుతాడు. కాని నువ్వు ఎన్నో బొమ్మలతో, నవ్వులతో ప్రతీనెలా ఆడిస్తావు.

అప్పుడే వర్షాకాలం వచ్చేసింది. ఆకాశంమీద మబ్బులు, రంగురంగుల ఇంద్ర ధనస్సులూ, చిటపట చినుకులు – ఎంత హాయిగావుంది. ఇటువంటప్పుడు నాన్న మిఠాయి కొంటాడు. అమ్మ కసురుకోదు. పెరుగూ, వెన్నా యెక్కువగా ఉంటాయి. కాని పాపం బీదవాళ్లు ఆకలితో చలిలో ఎల్లా ఉంటారా అని జాలి వేస్తుంది. వాళ్ళని దయతో చూడాలికదూ అక్కా.

మరి నీకు బహుమానం కొత్తది ఏం యివ్వగలను. నువ్వు నేర్పిన మాటలతో రాసిన పాటలే నీకు ప్రేమతో యిస్తాను.

సరిగమ పదనిస సంగీతం నీగీతం
శ్రావణ మాసం చామంతులు నీకోసం
చదువూ, సరదా నువు మాకిస్తే
కదురూ, దారం గాంధీ యిస్తే
శాంతీ స్వాతంత్ర్యం కాంగ్రెసు యిస్తే
ముచ్చట రూపాయ్ ముద్దులు నీకిస్తా
ఓ బాలా!
మాటల పాటల నవ్వుల బాలా!

ఇట్లు
తమ్ముడు
తణుకు. డి. ధనంజయ




# అమ్మలు రాసినవుత్తరం

"మహేశ్వర్"


యశైః అన్నయ్యకి:

నీకు ఉత్తరం రాయాలని ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను. అమ్మా వాళ్ళూ రాసినప్పుడేమో, నా గురించి ఒక్క ముక్క రాస్తారు. "ఉత్తరాలు రాయటం నేర్చుకుని నువ్వే రాయాలమ్మా" అని ఎన్నోసార్లు రాసేవు. మరి మా బళ్లో ఉత్తరంముక్క రాసేవిధం నేర్పనే నేర్పరు! ఎంతసేపూ వాచక పుస్తకాలు వల్లించుకు పోవటమే గాని ఇంకోటి లేదు. నీకు తెలుసుగా! 'బాల' చూస్తున్నావ్ అన్నాయ్? ఎన్ని కవుర్లూ, కథలూ చెబుతోంది! వివేక వాచకంలో వివేకం లేదని నువ్వనేవాడివి, జ్ఞాపకం ఉందా? ఈ తలనొప్పి పాఠాలు చదివేందుకే బుద్ధిపుట్టదన్నయ్యా!

ఈమధ్య బడికి చాలానాగాలు పెట్టేను! మనిల్లు సంగతి నీకు పూర్తిగా తెలుసుగా! "పుస్తకాల బడాయేగాని చదువు శూన్యం" అని నాన్నగారూ, "చాకలి పద్దు చూడ్డం తెలిసిందాకా ఒస్తే చాలదూ, ఉద్యోగాలు చెయ్యాలా, ఊళ్లేలాలా" అని అమ్మమ్మా గోల పెడుతూంటారు: మరి చదువుమీద బుద్ధివెయ్యదు.

ఇంట్లోఅన్నా కాస్తకూడ బలుక్కుందామంటే చిన్న చెల్లి ఒహాటేపోరు: క్షణం చెయ్యి దిగదుకదా! దాన్ని అస్తమానూ వియ్యాల్లో పడేసి కుదిపేస్తుంది అమ్మ!

అన్నట్టు మా బళ్లో కుట్టు నేర్పడం ప్రారంభించేరు. కాని ఒక్క క్లాసుకీ నే వెళ్లే అదృష్టం పట్టడంలేదు! మంచి మంచి గుడ్డలు తీసుకెళ్లాలి. పెర్మిట్ లేందే అరగజం ముక్కైనా



ఇవ్వరు! మరినాకు తెచ్చేదాత లెవరు అన్నాయ్. "ఈ ఆడ బర్లుకావుగాని అమ్మవారి ఉపారాల్లా నిత్యం ఏదో ఒహటి తెమ్మంటునే ఉంటారు!" అంటుంది అమ్మమ్మ.

మొన్న నే పడుకున్నాక నన్నూ అమ్మమ్మనూ ఇంట్లో ఒదిలేసి అంతా "కిస్మత్" సినీమాకి వెళ్ళిపోయేరు! పొద్దుటే లేచి పోరుపెడితే, "హిందీ నీకేం బోధపడాలే, తెలుగు ఫిలిం ఒస్తే వెళ్దువుగాని" అన్నారు. ఆఫిలింలో పాటలు ఎంత బావుంటాయ్ అన్నయ్యా - హిందీ, హిందీ పాటలూ నేర్చుకోవాలని ఎంతో సరదాగా ఉంది.

సంగీతంమాష్టారు ఒఠి పాతాల దొంగే నన్నయ్యా! మూణ్ణెళ్లయిందా ప్రారంభించి - ఇంకా సస...రిరి...గగ... అని జంట స్వరాల్లోనే ఉన్నాడు! "వాడి పాలిటి వరంలా పెట్టె కూడా పాడైంది! ఇహ జంటస్వరాల్తోనే సంగీతానికి ఉద్యాపన!" అంటారు నాన్నగారు! కాని మరమ్మతు చేయించే శ్రద్ధ లేదన్నయ్యా!

నన్నూ నీతో తీసుకెళ్ళుంటే ఎంత హాయ్‌గా ఉండేది! ఎలాగేనా నాన్నగార్ని ఒప్పించి నీతో చదువుకుందికి ఒచ్చేద్దామంటే అమ్మమ్మ ఒహత్తిరి ఒప్పుకోదు కద! "అబ్బో! దొరసానికిచెన్నపట్ణంచదువే తక్కు ఒచ్చింది! ఎదిగేక ఒక అయ్యని మెడకట్టుకు పోయేదానికి మాల చదువులన్నీ ఎందుకు. ఇటుచెంబు అటుపెట్టడం రాదు. రేపు అత్తారింట చెప్పుదెబ్బలు తగలవూ?" అని ప్రారంభిస్తుంది!

"మన దేశంలో ఝాన్సీ రాణీలు, కెప్టెన్ లక్ష్మిలాంటి వీర నారీమణులు విరివిగా తయారు కాలేక పోవటానికి